ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక


ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
గురువారం 22 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 154 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 2 లక్షల రుణమాఫీ అమలు చేశాం

అందని వారు అధికారులను సంప్రదించాలి
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



# పారదర్శకంగా.. వేగంగా భూసేకరణ




**ఏరోజుకారోజు...వివరాలు అందించాలి**
**దక్షిణ ప్రాంతంలో భూసేకరణకు దిగాలి**
**ఫ్యూచర్ సిటీకి రేడియల్ రోడ్లు తదితర పనులపై ఆరా**
**ట్రిపుల్ ఆర్‌పై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు**

**హైదరాబాద్,ఆగస్ట్21(అక్షరం న్యూస్):**
రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) కోసం భూసేకరణను పారదర్శకంగా, వేగంగా చేపట్టాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు.. పనుల పురోగతి ఏంటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు తాజా సమాచారం తనకు అందజేయా లన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు..? ఏం పురోగతి సాధించారు..? దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం,ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరిం చాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు.

## వేగంగా విస్తరిస్తున్న మంకీపాక్స్

దేశంలో అముందస్తు చర్యలకు దిగిన కేంద్రం
కరోనా అంత ప్రమాదకారి కాదన్న ఆరోగ్య సంస్థ



## జన్వాడ ఫామ్ హౌస్ లీజు మాత్రమే


**నాకు పసొంతంగా ఫామ్‌హౌజ్‌లు లేవు**
**అది అక్రమమైతే దగ్గరుండి కూల్చేయిస్తా**
**మంత్రుల పామ్ హౌజ్‌ల నుంచే కూల్చివేతలు సాగాలి**
**బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ డిమాండ్**




**హైదరాబాద్,ఆగస్ట్21(అక్షరం న్యూస్):**
జన్వాడ ఫామ్ హౌస్ అక్రమంగా ఉంటే కూల్చేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అది కేవలం తాను లీజుకు మాత్రమే తీసుకున్నానని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కూల్చివేస్తారంటూ జరుగుతున్న ప్రచారంపై బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం హైదరాబాద్‌లో స్పందించారు. తన పేరుతో ఫామ్ హౌస్ లేదని ఆయన స్పష్టం చేశారు. తన మిత్రుడికి చెందిన ఫామ్ హౌస్‌ను తాను లీజుకు తీసుకున్నానని తెలిపారు. గత కొన్ని నెలలుగా తాను అక్కడే నివసిస్తున్నట్లు చెప్పారు. జన్వాడలోని ఈ ఫామ్ హౌస్ నిబంధనల ప్రకారం లేకుంటే తానే దగ్గరుండి కూలగొట్టిస్తానని కేటీఆర్ పేర్కొన్నారు. ఎఫ్ టీ ఎల్ పరిధిలో ఈ ఫామ్ హౌస్ నిర్మించి ఉంటే..

## దేశంలో జనగణనకు రంగం సిద్ధం

**వచ్చే నెలలోనే ప్రారంభించే అవకాశం**



**న్యూఢిల్లీ,ఆగస్ట్21(అక్షరం న్యూస్):**
దేశంలో సుదీర్ఘ కాలంగా వాయిదా పడుతూ వస్తున్న జనాభా లెక్కల కార్యక్రమం ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ప్రారంభం కానున్నట్లు సమాచారం. పదేళ్లకు ఒకసారి చేపట్టే ఈ కార్యక్రమాన్ని 2021లోనే నిర్వహించాల్సి ఉంది. అయితే.. అప్పుడు కొవిడ్ వ్యాప్తి దృష్ట్యా వాయిదా పడింది. అప్పటి నుంచి పలు కారణాలతో

## బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం

లాంఛనంగా ప్రారంభించిన కిషన్ రెడ్డి
హామీలకు సిఎం రేవంత్ తూట్లు పొడిచారని విమర్శ




**హైదరాబాద్,ఆగస్ట్21(అక్షరం న్యూస్):**
బీజేపీ సభ్యత్వ నమోదు ఉత్సవ్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రారంభం అయ్యింది. ఇందులో భాగంగానే సికింద్రాబాద్ క్లాసిక్ గా÷-డ్గ్గ÷న్స్ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి విజయ రహత్కర్ హాజరవగా.. అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక్క గ్రామంలో కూడా పూర్తి రుణమాఫీ కాలేదని కిషన్ రెడ్డ్గ ÷ర్ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై సైతం కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పద్ధతిలోనే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలకు సీఎం రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారన్నారు.

## అక్రమ నిర్మాణాలు ఎవరివైనా కూల్చివేతలే

**-కెటిఆర్ ఫామ్‌హౌజ్ కూల్చడం ఖాయం- మంత్రి కోమటిరెడ్డి**



**హైదరాబాద్,ఆగస్ట్21(అక్షరం న్యూస్):**
అక్రమ నిర్మాణాలు కెటిఆర్ లేదా ఇతర ప్రముఖులు కలిగి ఉన్నా కూల్చివేయడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో ఎవరికీ మినహాయింపు లేదన్నారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ జన్వాడలో అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ను హైడ్రా అధికారులు

## రేవంత్ పాప పరిహారం కోసం ప్రార్థిస్తా


**రుణమాఫీ పేరుతో దేవుళ్లపై ఒట్టేసుకున్న సిఎం**
**యాదాద్రిలో ప్రత్యేక పూజలు చేయిస్తానన్న హరీష్ రావు**



**హైదరాబాద్,ఆగస్ట్21(అక్షరం న్యూస్):**
సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాపం ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహాస్వామిని ప్రార్థిస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు.

## అదుపులోకి రాని బంగారం ధరలు

యధావిధిగా ధరల పెరుగుదల



## మహిళల సామాజిక భద్రతకు కృషి

డ్రగ్స్ వల్లనే మహిళలపై అఘాయిత్యాలు
మంత్రి సీతక్క వెల్లడి



# వేగంగా విస్తరిస్తున్న మంకీపాక్స్

**న్యూఢిల్లీ,ఆగస్ట్21(అక్షరం న్యూస్):**
మంకీపాక్స్ వేగంగా వ్యాపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ ప్రబలుతోంది. పొరుగుదేశాల్లోనూ కేసులు నమోదవడంతో... కేంద్రం మరింత అప్రమత్తమైంది. దాయాది దేశం పాకిస్తాన్‌లో నాలుగు కేసులు నమోదయ్యాయి. అంతేకాదు.. పాక్ ఆక్రమిత కశ్మీర్ లోనూ ఒక ఎంపాక్స్ కేసు వెలుగుచూసింది. సౌదీ నుంచి పీఓకే కి వచ్చిన ఒక వ్యక్తిలో మంకీపాక్స్ లక్షణాలు కనిపించాయి. దీంతో.. కేంద్రం హైఅలర్ట్ ప్రకటించింది. ఎయిర్‌పోర్టులు, దేశ సరిహద్దుల్లో ముమ్మర తనిఖీలు చేపడుతోంది. ఎంపాక్స్‌పై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఊరటనిచ్చే విషయం చెప్పింది. కోవిడ్‌లా... మంకీపాక్స్ ప్రమాదకర వైరస్ కాదని తెలిపింది. ఈ వైరస్ వ్యాపిని నియంత్రించే అవకాశాలు ఉన్నాయిని చెప్పింది. కోవిడ్ సమయంలో వ్యవహరించినట్టే.. ఎంపాక్స్ విషయంలోనూ అప్రమత్తంగా ఉంటే సరిపోతుందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటించింది. ముందస్తు జాగ్రత్తలు తీసుకుని.. వైరస్ వ్యాప్తిని కట్టడి చేయగలిగితే.. ఎంపాక్స్‌ను కూడా తరిమేయొచ్చని చెప్పింది ప్రపంచ ఆరోగ్య సంస్థ. మంకీపాక్స్ లక్షణాలతో వచ్చే ప్రయాణికుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తోంది. దేశంలో ఎంపాక్స్ కేసులు బయటపడితే.. చికిత్స కోసం మూడు ఆస్పత్రులను నోడల్ వైద్య కేంద్రాలుగా ప్రకటించారు.

వాటిలో ఢిల్లీలోని రామ్‌మనోహర్ లోహియా ఆస్పత్రి ఒకటి. రెండోది సఫ్దర్‌గంజ్ ఆస్పత్రి, మూడోది లేడీ హార్డింగ్ హాస్పిటల్. ఈ ఆస్పత్రుల్లో.. మంకీపాక్స్‌కు చికిత్స అందించనున్నారు. అందు కోసం ఐసోలేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రాల్లోనూ నోడల్ కేంద్రాలను గుర్తించి... ఎంపాక్స్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించింది. భారత్ దేశంలో గతంలో ఎంపాక్స్ కేసులు నమోదయ్యాయి. అయితే... ప్రపంచవ్యాప్తంగా వైరస్ ప్రబలుతున్న ఈ దశలో కొత్తగా ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. గత ఏడాది జులై నాటికి.. దేశంలో 27 మంకీపాక్స్ కేసులు ఉన్నాయని... పార్లమెంట్‌లో నాటి కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి సింగ్ బఘేల్ ప్రకటించారు. ఈ 24లో... 15 కేసులు ఢిల్లీలో... 12 కేసులు కేరళలో ఉన్నట్టు చెప్పారు. అయితే... ఇప్పుడు మళ్లీ వైరస్ విజృంభిస్తోంది. ఎంపాక్స్ ప్రమాదకరంగా మారిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ క్రమంలో.. దేశంలో మళ్లీ ఎంపాక్స్ కేసులు విజృంభించే అవకాశాలు ఉన్నాయి. అందుకే కేంద్రం అలర్ట్ అయ్యింది. వ్యాధి లక్షణాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని... వైరస్‌ను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఫోకస్ పెట్టింది.

దేశంలో వైరస్ వ్యాపి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికుల ట్రావెల్ హిస్టరీని నమోదు చేయడం చాలా అవసరం. ముఖ్యంగా.. ఎంపాక్స్ కేసులు ఎక్కువగా ఉన్న దేశాల నుంచి వచ్చే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. వాళ్లలో ఎవరికైనా ఎంపాక్స్ లక్షణాలు అంటే... జ్వరం, ఒంటిపై దద్దర్లు వంటివి ఉన్నాయేమో టెస్ట్ చేయాలని. అందుకు.. ఎయిర్‌పోర్టుల్లో టెస్టింగ్ సెంటర్లు పెంచాలి. మంకీపాక్స్ సోకిన వాళ్లకు కనిపించే ముఖ్యమైన లక్ష్యం ఒంటిపై దద్దుర్లు. జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, కండరాల నొప్పులు, వెన్నునొప్పి, మనిషి బలహీనపడటం, రోగ నిరోధక శక్తి తగ్గడం వంటివి ఉంటాయి. ఒంటిపై దద్దుర్లు పండుగా మారి... చీముతో నిండిన గాయంగా మారుతుంది. పుండ్ల మానిపోయి కొత్త చర్మం ఏర్పడే వరకు.. ఈ వ్యాధి ఇతరకు వ్యాపించే అవకాశం ఉంటుంది. కొంతమందిలో ఒంటిపై దద్దుర్లు ముందుగా కనిపిస్తే... మరికొందరిలో మరో లక్ష్యం బయటపడుతుంది. వ్యాధి సోకిన వారికి సన్నిహితంగా ఉంటే... వారిలో వారం రోజుల్లో వైరస్ లక్షణాలు కనిపిస్తాయి. కొంతమందిలో 21 రోజుల్లో కూడా కనిపించవచ్చు. వైరస్ సోకిన తర్వాత రెండు నుంచి నాలుగు వారాల పాటు.. వ్యాధి లక్షణాలు ఉంటాయి.

# దేశంలో జనగణనకు రంగం సిద్ధం

జన గణన వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా వచ్చే నెల నుంచి దీన్ని చేపట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సెప్టెంబర్‌లో ప్రారంభమైతే.. కొత్త సర్వే పూర్తి కావడానికి దాదాపు 18 నెలలు పట్టే అవకాశమున్నట్లు పేర్కొన్నాయి. ప్రధాని కార్యాలయం నుంచి తుది ఆమోదం రావాల్సి ఉందని వెల్లడించాయి. జన గణనను చేపట్టే కేంద్ర హోంశాఖ, కేంద్ర గణాంకాల శాఖలు కాల పరిమితిని నిర్ణయించాయని.. 2026 మార్చి నాటికి 15 సంవత్సరాల డేటాను విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ అధికారులు తెలిపారు. అయితే.. దీనిపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, గణాంకాల శాఖ నుంచి ఎటువంటి ధ్రువీకరణ రాలేదు. జనగణన, జాతీయ జనాభా నమోదు ప్రక్రియ కోసం ఈసారి బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రూ.1,309.46 కోట్లను కేటాయించారు. మూడేళ్ల క్రితం నాటి కేటాయింపులతో పోలిస్తే ఈ మొత్తం తక్కువే. 2021-2022లో జన గణనకు రూ.3,768 కోట్లను ప్రతిపాదించినప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు. ఇక జన గణన ఆలస్యంపై పలువురు నిపుణులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇతర గణాంక సర్వేల నాణ్యతపై ఇది ప్రభావం చూపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం చాలా వాటికి 2011 జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. ఇక గత ఏడాది ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన నివేదిక ప్రకారం.. జనాభా విషయంలో చైనాను భారత్ అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరించింది. 1950లో ఐరాస జనాభా సమాచారాన్ని వెల్లడించడం మొదలుపెట్టిన తర్వాత ప్రపంచ జనాభా జాబితాలో భారత్ తొలిసారిగా ప్రథమ స్థానంలో నిలిచింది.

# పారదర్శకంగా.. వేగంగా భూసేకరణ

ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి, ఆమన్‌గల్, షాద్‌నగర్,చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి. సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి
సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం

రైతు రుణమాఫీని రేవంత్ రెడ్డి గందరగోళంగా మార్చారని కిషన్ రెడ్డి ÷ర్ అయ్యారు. దేవుళ్ళపై ఒట్లు వేసిన సీరేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో 50 శాతం రుణమాఫీ కూడా పూర్తి కాలేదని కిషన్ రెడ్డి తెలిపారు. రుణమాఫీపై పూర్తి వివరాలను ప్రజలు ముందు ప్రభుత్వం ఉంచాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజా ఉద్యమాలకు సిద్ధం అవుతున్నామన్నారు. బీజేపీ.. వ్యక్తులు, కుటుంబాల కోసం నడిచే పార్టీ కాదని.. పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావటమే బీజేపీ లక్ష్యమన్నారు. బీజేపీ అధికారికంలోకి రావాలని ప్రజలే కోరుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ ముక్తి దివస్ ను ఘనంగా నిర్వహిస్తామని కిషన్ రెడ్డి వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో సభ్యత నమోదులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కుటుంబాల కోసం అవినీతికి పాల్పడుతున్న పార్టీలను తరిమికొడతామన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీని మించిన ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.

# జన్వాడ ఫామ్ హౌస్ లీజు మాత్రమే

దానిని కూల్చివేస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని కుండ బద్దలు కొట్టారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు, సీనియర్ నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కెవిపి రామచంద్రరావు, మహేందర్ రెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి, మధు యాష్కీ తదితరులకు ఫామ్ హౌస్‌లున్నాయన్నారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి ఫామ్ హౌస్ ఎక్కడ ఉందో కూడా తాను చూపిస్తానని ఈ సందర్భంగా కేటీఆర్ స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్
రెడ్డి ఫామ్ హౌస్.. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఎలా ఉందని కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. పొంగులేటి సోదరుడు ప్రస్తుతం అదే ఫామ్ హౌస్‌లో ఉంటున్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.. తన ఫామ్ హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలోనే నిర్మించారా? అంటూ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లోని కానీ, ఎఫ్‌టీఎల్‌లో కానీ తనకంటూ ఎలాంటి ఫామ్ హౌజ్ లేదు.. మీరు చెప్తున్న ఆ ఫామ్ హౌజ్ తన స్నేహితుడిది అని కేటీఆర్ స్పష్టం చేశారు. తన స్నేహితుడి ఫామ్ హౌజ్ ఎఫ్‌టీఎల్ లేదా బఫర్ జోన్‌లో ఉంటే నేనే దగ్గర్నుండి కూలగొట్టిస్తా. నో ప్రాబ్లం.. మంచి జరుగుతున్నప్పుడు అందరం ఆహ్వానించాల్సిందే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాను. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో మంత్రులు, పెద్ద పెద్ద కాంగ్రెస్ నేతలు కట్టిన రాజభవనాల సంగతి ఏంది..? నా స్నేహితుడి ఫామ్ హౌజ్‌ను మరి జూమ్‌లు పెట్టి తీస్తున్నారు.. అవి సోషల్ మీడియాలో కనబడుతున్నాయి. కానీ చెరువుల్లో కట్టుకున్న మంత్రుల ఫామ్ హౌజ్‌ల సంగతి ఏంది..? చెరువుల్లో కట్టుకున్న బడా కాంగ్రెస్ నాయకుల ఫామ్ హజ్‌లు కూలగొట్టే దమ్ము హైడ్రాకు లేదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో కట్టుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కేవీపీ రామచంద్రరావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మధు యాష్కీ వీళ్ళందరి ఫామ్ హౌజ్‌ల దగ్గరికి వెళ్ళి కూలగొడదాం. వీరితో పాటు రేవంత్ రెడ్డిది కూడా ఫామ్ హౌస్ ఉంది. సీఎం ఫామ్ హౌజ్ గురించి శాటిలైట్ మ్యాప్‌లను కూడా మీడియాకు పంపిస్తాను చూసుకోండి. నా పేరు మీద ఫామ్ హౌజం ఉన్నట్లు మీడియాలో ఏవేవో కథనాలు రాస్తున్నారు. కానీ స్పష్టంగా చెబుతున్నా.. నా పేరు మీద ఏ ప్రాపర్టీ లేదు. నేను లీజు మీద ఉన్నాను. ఒక వేళ తప్పు జరిగితే.. దగ్గరుండి కూల్చివేయించేందుకు సహకరిస్తాను. ఇక హైడ్రానో.. అమీబానో ఉంది కదా.. దాని తీసుకొని అక్కడ్నుంచి నేరుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నుంచి మొదలు పెడుదాం. వాళ్ల తమ్ముడు కూడా అక్కడే ఉన్నాడు. అన్నీ ఒక్కటే రోజు కూలగొడుదాం.. ప్రజలకు పారదర్శకంగా ఉందాం. ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకున్నా నాకు ఎలాంటి ఇబ్బంది, అభ్యంతరం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.
ముందు మంత్రుల ఫామ్ హౌస్‌ల కూల్చివేతతోనే వీటిని ప్రారంభించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. మరోవైపు జన్వాడలో ఫామ్ హౌస్ కూల్చవద్దంటూ హైకోర్టులో బుధవారం పిటిషన్ దాఖలైంది. బీఆర్ఎస్ నేత ప్రదీప్ రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ నగర శివారుల్లో పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నారు. వీటిపై హైడ్రా ఫోకస్ పట్టింది. ఈ ఫామ్ హౌస్‌లు నిబంధనల మేరకు నిర్మించారా? లేక 111 జీవోను ఉల్లంఘించారా? అనే కోణంలో ఓ వైపు హైడ్రా, మరోవైపు ఇరిగేషన్ అధికారులు దృష్టి సారించి.. వివరాలు సేకరిస్తున్నారు. ఓ వేళ నిబంధనలు పట్టించుకోకుండా నిర్మిస్తే... వాటిని కూల్చివేసేందుకు ఐపీఎస్ అధికారి ఎ.వి.రంగనాథ్ సారథ్యంలో 'హైడ్రా' తన పని తాను చేసుకొంటూ ముందుకు వెళు తుందనే ఓ చర్చ సైతం సాగుతుంది.

# మహిళల సామాజిక భద్రతకు కృషి

**హైదరాబాద్,ఆగస్ట్21(అక్షరం న్యూస్):**
మహిళల్లో ఉన్న అభద్రత భావాన్ని పోగొట్టేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి సీతక్క తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... మహిళలకు రక్షణ, సామాజిక భద్రత కల్పించేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. శిక్ష, శిక్షణ ఏకకాలంలో అమలైతేనే క్రైమ్ రేట్ తగ్గుతుందన్నారు. మహిళల మీద దాడులు జరిగితే సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా ప్రజల్లో అవగాహన పెంచుతామన్నారు.
మహిళలపై హింస పెరగడానికి డ్రగ్స్, గంజాయి కూడా కారణమవుతున్నాయన్నారు. వాటి కట్టడి కోసం ఇప్పటికే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందన్నారు. మత్తు బానిసలపై నిఘా పెంచుతామన్నారు. ఆస్పత్రుల్లో పని చేసే డాక్టర్లు కూడా అభద్రతాభావంలో ఉండటం బాధాకరమన్నారు. మహిళా డాక్టర్లకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మంత్రులు, ఉన్నతాధికారులతో త్వరలో కోర్ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని శాఖల్లో త్వరలో ఉమెన్ సేఫ్టీ కమిటీలు వేస్తామన్నారు.మహిళా భద్రత కోసం ప్రతి శాఖకు ప్రత్యేక బ్జడెట్ కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. 'అమ్మాయిలు మహిళల భద్రత మీ బాధ్యత అని అన్ని విద్యాసంస్థలకు తెలియ చెబుతాం' అని అన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా పాఠశాలల్లో పాఠాలు బోధిస్తామన్నారు. పబ్లిక్ ప్లేసుల్లో ఆసుపత్రిలో సీసీ కెమెరాలను పెంచేలా చర్యలు చేపడతామన్నారు. మహిళా భద్రత కోసం తమ ప్రభుత్వం ప్రారంభించిన టీ సేఫ్ యాప్ బాగా పనిచేస్తుందన్నారు. టీసేఫ్ యాప్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందన్నారు. ఈ యాప్‌ను ప్రారంభించేందుకు ఏడు రాష్ట్రాలు ముందుకొచ్చాయన్నారు. టీసేఫ్ యాప్‌కు మరింత ప్రచారం కల్పిస్తామన్నారు. ఆటోలు, క్యాబుల్లో టీ సేఫ్ నెంబర్లను ప్రచారం చేస్తామన్నారు. మహిళా భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదికను త్వరలో సీఎంకు సమర్పిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు.

# అదుపులోకి రాని బంగారం ధరలు

**న్యూఢిల్లీ,ఆగస్ట్21(అక్షరం న్యూస్):**
దేశంలో బంగారం ధరలు దూసుకుపోతున్నాయి. పెరిగేప్పుడు తారాజువ్వలా పెరుగతూ..తగ్గినప్పుడు తాబేలు నడకలా తగ్గుతున్నాయి. మొత్తంగా ట్యాక్స్ తగ్గినప్పుడు అమాంతంగా తగ్గినట్లు తగ్గినా పెరుగుదల మాత్రం ఆగడం లేదు. దీంతో బంగారం సామాన్యులకు అందుబాటులో లేదనే చెప్పాలి. ఇప్పటికే 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72వేలు దాటేసింది. అయితే గతకొన్ని రోజుల క్రితం తులం బంగారం ధర ఏకంగా రూ. 80 వేలమార్క్‌కు చేరువై దడ పుట్టిచ్చిన విషయం తెలిసిందే. ఒకానొక సమయంలో తులం బంగారం ధర రూ. లక్ష దాటడం ఖాయం అంటూ వార్తలు కూడా వచ్చాయి. అయితే దానికి భిన్నంగా బంగారం ధర క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఈ క్రమంలోనే తాజాగా బుధవారం బంగారం ధరలో తగ్గుముఖం కనిపించింది. దేశంలోని దాదాపు అన్ని ప్రధాన నగరాల్లో గోల్డ్ రేట్ తగ్గింది. దేశరాజధాని ఢిల్లీలో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 66,7400కాగా, 24 క్యారెట్ల గోల్డ్
ధర రూ. 72,790వద్ద కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 66,590గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,640 వద్ద కొనసాగుతోంది. ? ఇక చెన్నైలో ఈరోజు 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,590, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,640గా ఉంది. బెంగళూరు విషయానికొస్తే ఇక్కడ 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,590గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 72,640 వద్ద కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరల విషయానికొస్తే హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 66,590గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,640 వద్ద కొనసాగుతోంది. అలాగే విజయవాడతో పాటు విశాఖపట్నంలోనూను ఇవే ధరలు కొనసాగు తున్నాయి. ంగారం ధర తగ్గితే.. వెండి ధరలో మాత్రం పెరుగుదల కనిపించింది. బుధవారం కిలో వెండిపై రూ. 100 వరకు పెరిగింది. దీంతో దేశ రాజధాని ఢిల్లీతో పాటు.. కోల్‌కతా, జైపూర్ వంటి నగరాల్లో కిలో
వెండి ధర రూ. 87,100గా ఉంది. ఇక ముంబయి, పుణెలో కూడా కిలో వెండి రూ. 87,100 వద్ద కొనసాగు తోంది. అయితే.. చెన్నైతోపాటు హైదరాబాద్, విజయవాడ, విశాఖలో కిలో వెండి ధర గరిష్టంగా రూ. 92,100 వద్ద కొనసాగుతోంది.

# రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకం

## రుణమాఫీపేరుతో రైతులకు కుచ్చు టోపీ
## ప్రభుత్వం అర్థసత్యాలు, అసత్యాలను చెబుతోంది
## మంత్రుల మాటల్లోనే పొంతన లేకుండా పోయింది
## ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు మండల కేంద్రాల్లో ధర్నాలు
## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు

హైదరాబాద్,ఆగస్ట్21:

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకమని.. రుణమాఫీ మొత్తం దగా, మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెబుతున్నవి అర్థసత్యాలు, అసత్యాలన్నారు. రుణమాఫీపేరుతో రైతులకు కుచ్చు టోపీ అని మండిపడ్డారు.
రుణమాఫీ విషయంలో ప్రభుత్వ తీరును ఎండగడుతూ..గురువారం అన్ని మండల కేంద్రాల్లో రైతుల ధర్నాలు ఉంటాయి. రేపటి ఆందోళనలు మొదటి అడుగు మాత్రమే. రైతులపై కేసులు ఉపసంహరించు కోవాలన్నారు. రుణమాఫీ చేయనందుకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. ఎప్పటిలోగా రుణమాఫీ పూర్తి చేస్తారో చెప్పాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ.2 లక్షలు రుణమాఫీ చేశామని మంత్రి తుమ్మల చెప్పారు. రుణమాఫీపై ఉత్తర కుమార ప్రగల్బాలు పలుకుతున్నారని.. రుణమాఫీపై రైతులకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆగ్రహంతో రగిలిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ జరగక రైతులు రోడ్డెక్కుతున్నరు.. ఏ పత్రిక, ఛానల్ చూసినా ఇవే వార్తలు కనిపిస్తున్నాయి. ఆందోళన చేస్తున్న రైతులపై ఏడేళ్లు, రెండేళ్లు శిక్షలు పడే కేసులు పెడుతూ మరోవైపు అందరికి రుణమాఫీ అయిందని సీఎం సంబరాలు చేసుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. రూ.31 వేల కోట్లు మాఫీ చేశామని సీఎం చెబుతున్నారు. రుణమాఫీపై మంత్రులు తలోమాట మాట్లాడుతున్నారు. సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని మంత్రులు చెబుతున్నారు. భట్టి చెప్పిన లెక్కలు వింటే రుణమాఫీ వట్టిదేనని తేలిపోయింది. మాఫీ ఎట్లా ఎగ్గొడదామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తుగడలు వేస్తుందని.. అసలు రుణమాఫీపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా..లేదా.. అని కేటీఆర్ ప్రశ్నించారు. మాఫీ 30 శాతం, కాంగ్రెస్ మోసం 100 శాతమన్న ఆయన ఇది రైతు స్వరాజ్యం కాదు.. ఏడిపిస్తున్న రాజ్యమని ధ్వజమెత్తారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా బీఆర్ఎస్ ఉన్నంతకాలం రైతులకు అండగా ఉంటుందని, రైతులు స్థైర్యం కోల్పోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. చ్చి మోసగాళ్ల ప్రభుత్వం ఇదని.. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలున్నాయని చెప్పింది మీరా..కాదా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్.. ప్రభుత్వం రుణమాఫీ పేరుతో కేవలం రూ.7500 కోట్లతో సరిపెట్టాలని చూస్తున్నట్టుందన్నారు. లక్షల మంది రైతులను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని ఏం చేయాలి..? సీఎం తడిగుడ్డతో రైతుల గొంతు కోసిండు. ప్రజల దృష్టి మళ్లించేందుకు సీఎం రేవంత్ బజారు భాష మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ను తిడితే సంబరపడే కొన్ని మీడియా సంస్థలున్నాయి. మొత్తం రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని కేటీఆర్ హెచ్చరించారు.

# రేవంత్ పాప పరిహారం కోసం ప్రార్థిస్తా

సీఎం రేవంత్ రెడ్డి పాప పరిహారం కోసం, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం గురువారం యాదాద్రి దేవాలయం దర్శించుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులతో కలిసి పూజలు చేయబోతు న్నామని ఆయన చెప్పారు. ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని యాదగిరి నరసింహస్వామిని వేడుకుంటామమని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆగస్టు15 లోగా రైతులందరికి రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టు పెట్టి మాట తప్పారు. రూ. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని డిసెంబర్ నెలలో చెప్పారు. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో రూ. 40 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరిలో అన్నారు. కేబినెట్‌లో నిర్ణయించిన రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. మొన్నటి బ్జడెట్ కేటాయింపుల్లో రూ. 26 వేల కోట్లకు కుదించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఆగస్టు15 నాడు రుణమాఫీ పూర్తయిందని చెప్పి రూ. 17 వేల కోట్లన్నారు. రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి చెబుతుంటే మరోవైపు మంత్రులు కాలేదు అంటున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రుణమాఫీ పూర్తిగా జరగలేదని,
మిగిలిన రూ. 12 వేల కోట్లు కూడా విడుదల చేస్తామని ప్రకటించారు. మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 17 లక్షల మందికి ఇంకా రుణమాఫీ కాలేదని అంటున్నారు. ఇందులో ఎవరి మాట నిజమో తెలియక, రుణమాఫీ కాక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకులు, కలెక్టరేట్ల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. కోతల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసేందుకు రేపు ఆలేరులో నిర్వహించే ధర్నాలో పాల్గొంటాను. రైతలందరి తరుపునా ఈ ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడుగుతామని హరీశ్‌రావు తేల్చిచెప్పాం.

# అక్రమ నిర్మాణాలు ఎవరివైనా కూల్చివేతలే

కూల్చివేస్తారంటూ మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తన కారులో సెల్ఫ్ డ్రైవ్ చేసుకుంటూ కేటీఆర్ ఫామ్ హౌస్ చూసివచ్చినట్లు మంత్రి తెలిపారు. ఆ సమయంలో కేటీఆర్ భార్య అక్కడ పని చేయిస్తున్నారని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే హైడ్రా అధికారులు ఫామ్ హౌస్ తప్పకుండా కూలుస్తారని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా ఫామ్ హౌస్ ఉందని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. సీఎంకు అసలు ఫామ్ హౌస్ ఎక్కడుందని ప్రశ్నించారు. హైదరాబాద్ నగర పరిధిలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు ఉన్నా హైడ్రా అధికారులు కూల్చివేస్తారని మంత్రి హెచ్చరించారు. సినిమా యాక్టర్ల బిల్డింగులు అక్రమంగా నిర్మించినట్లు తేలితే వాటిని కూడా వదిలే ప్రసక్తే లేదని మంత్రి పేర్కొన్నారు. ఈ విషయంలో ఎవరికీ మినహాయింపు ఉండదన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం కావడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఇకపై కేటీఆర్, హరీశ్‌ను బీజేపీ లీడర్లనే పిలవాలంటూ ఎద్దేవా చేశారు. ఢిల్లీలో ఏం జరుగుతుందో తనకు తెలుసంటూ మంత్రి చెప్పుకొచ్చారు. కేటీఆర్ ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాలని కల్వకుంట్ల ఫ్యామిలీకి ఆయన హితవుపలికారు. కేటీఆర్ యువకుడని ఆయనకు ఏమైనా అయితే ఇబ్బంది అవుతుందని అన్నారు. ఆయణ్ని చూస్తేనే జాలి వేస్తోందంటూ మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదేళ్లల్లో ఒక్కసారి కూడా అంబేద్కర్‌కి దండ వేయని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ మళ్లీ తామే అధికారంలోకి వస్తామని చెప్తుంటే నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలందరూ కలిస్తేనే తెలంగాణ వచ్చిందని, కేసీఆర్ లాగా తాము దొంగ దీక్షలు చేయలేదని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. దేశం కోసం మాంసపు ముద్దయిన రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ఎదుట పెడితే తప్పేంటని ప్రశ్నించారు. విగ్రహం ఏర్పాటును బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. వాజ్ పేయీ విగ్రహం పెడితే మంచిదేనని, మంచి స్థలం దొరికితే ఆయన విగ్రహాన్నీ పెడతామన్నారు. ఇక కేటీఆర్ తన జీవితంలో సర్పంచ్ కూడా కాలేరని విమర్శించారు.

# ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా ఇచ్చిన భారత్ బంద్ ప్రశాంతం

-పాఠశాలలు, కళాశాలలు బంద్,ఇక దుకాణాలు, వాణిజ్య,
బ్యాంకుల్లో బంధు ప్రాభవం శూన్యం
-అన్న దమ్ముల్లా కలిసివున్న మా ఎస్సీ కులాలను విడగొట్టారు
-ఎస్సి వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మరోసారి
పరిశీలించాలి : వర్గీకరణ పోరాట సమితి




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.21/ అక్షరం న్యూస్**

ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై దళిత, ఆదివాసీ సంఘాలు బుధవారం భారత్ బంద్ ప్రశాంతంగా ముగిసింది. కొత్తగూడెం పట్టణంలో ఎస్సి వర్గీకరణ పోరాట సమితి ఇచ్చిన బంద్ పిలుపులోభాగంగా బుధవారం స్కూళ్ళు ,కలశాలలు ,కొన్ని వ్యాపార సముదాయాలు ముత్తపడ్డాయి. ఇక బ్యాంకులు, పట్టణ ప్రధాన ప్రాంతాల్లో షాపులు తెరిచే ఉన్నాయి. ఇక ఆర్టీసీ బస్సులు నడిచాయి.
దళితులకు రాజ్యాధికారం దక్కకుండా చేసే పనిలో నిమగ్నమయ్యారు దళిత సంఘాల నేతలు
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక మాల మహానాడు( జేఏసీ ) ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ బంద్ సందర్భంగా కొత్తగూడెంలో విద్యాసంస్థలను, వ్యాపారసంస్థలను, వాణిజ్య సంస్థలను మాల మహానాడు నాయకులు బంద్ చేయించారు. మాల మహానాడు రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఎస్ మధుసూదన్ రావు (చిన్ని ), తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్ నాయకత్వంలో మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు ముందుగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో గల డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎస్సీ రిజర్వేషన్స్ వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావు (చిన్ని), కూరపాటి రవీందర్ మాట్లాడుతూ రిజర్వేషన్స్ వర్గీకరణ వలన మాలలకు నష్టం జరుగుతుందని, సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పును మరోక సారి పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. కేటగిరి బి లో వున్న18 ఉప కులాలలో మాదిగలే ముందంజలో ఉన్నారని, మిగతా 17 ఉపకులాల వారు ఉద్యోగాల్లో, విద్యలో రిజర్వేషన్స్ పొందే స్థాయిలో లేకపోవటంవలన, వారు సామాజికంగా ఎదగలేకపోవటంవలన, సంచార జీవనం గడిపే పరిస్థితులు ఉండటంవలన ,బి కేటగిరి రిజర్వేషన్స్ అన్ని మాదిగ సోదరులే పొందుతున్నారని, మాదిగ సోదరులకు సామాజికంగా అన్యాయం జరింగిందేమిలేదని అన్నారు. కావున దీనిపై సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు.
అన్న దమ్ముల్లా కలిసివున్న మా ఎస్సీ కులాలను విడగొట్టారాని ఆవేదన వ్యక్తంచేశారు. ఇదే అదనుగా అగ్రవర్ణాల వారు దళితులకు రాజ్యాధికారం దక్కకుండా చేసే పనిలో నిమగ్నమయ్యారని, ఇది మనువాదుల కుట్ర అని విమర్శించారు. తాత్కాలిక ఆనందాన్ని పక్కన పెట్టి దళితులు రాజ్యాధికారాన్ని సాధించేందుకై దళితులంతా సమైక్యంగా ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి దుకాణాలను బంద్ చేసి సహకరించవలసినదిగా, బందును పాటించవలసినదిగా కోరుతూ బస్టాండ్, సూపర్ బజార్, ఎం.జి రోడ్ ముర్రేడు బ్రిడ్జి వరకు చేరుకొని బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు రాష్ట్ర కార్యదర్శి సబ్బారవు మధుసూదన్ రావు( చిన్ని ), ప్రముఖ నాయకులు అంతోటి పాల్, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్, మాల మహానాడు మహిళా జిల్లా అధ్యక్షురాలు మేరుగు అనసూర్య, మరియు అధ్యక్షురాలు నక్కా సృజన, జిల్లా అధ్యక్షుడు తుంపురు శివ, జిల్లా మాల మహానాడు నాయకులు నవతన్,బీఎస్పీ జిల్లా కార్యదర్శి గంధం మల్లికార్జున్, మాల మహానాడు జిల్లా కార్యదర్శి జిల్లా రాజేష్ గుడివాడ కనక దుర్గా ప్రసాద్, మాల మహానాడు డివిజన్ అధ్యక్షురాలు దార్ల లక్ష్మి, కేడెం రాము, భూపతి అశోక్, రామవరం రాజేందర్, శనగ ప్రభాకర్, శనగ పుల్లయ్య, శనగ అనిల్, గడ్డం వెంకటేశ్వర్లు, పాలచెట్టి.రోజా, లారెన్స్, సభారపు కృష్ణ, కుంట రాంనగర్ వంశీ, మంచినీళ్ళ శంకర్, దీపక్, దామర్ల మహేష్, మేరుగు చింటూ, విజయ లక్ష్మి, సూదం నాగరాజు, మురళి, బి తమ్మారావు బి శ్రీనివాస్, వై ప్రకాష్, వైరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన సీపీ

ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలిలి
నేరాలు తగ్గేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలి





**జ్యోతి నగర్ ఆగస్టు 21 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

నేరాల చేదనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని రామగుండం పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి అన్నారు. రామగుండం పోలీసు కమిషన రేట్ పరిధి పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులతో కమిషనరేట్ హెడ్ క్వార్టర్లో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరస్థులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోక్సో కేసు లతో పాటు ఎన్డీపీఎస్ చట్టం కింద నమోదు చేసిన కేసులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల పురోగతిపై ఆడిగి తెలుసుకున్నారు. విచారణ వెంటనే పూర్తి చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేయాలన్నారు. నిందితులకు శిక్ష పడేవిధంగా విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటిం చాలని సూచించారు. శాస్త్రీయ పరిశోధన ద్వారా కేసులను సమగ్రంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని, విచారణలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం పనికిరాదన్నారుఈ సమావేశంలో అడిషనల్ డీజీపీ అడ్మిన్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, సిసి అర్బీ ఇన్స్పెక్టర్ స్వామి, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, పెద్దపెల్లి సబ్ డివిజన్ కు సంబంధించిన సీఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవలసిన బాధ్యత వారి కుమారులదే

## న్యాయ చైతన్య కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి: జి.భానుమతి

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.21/ అక్షరం న్యూస్**

సీనియర్ సిటిజన్స్ వారి యొక్క శేష జీవితాన్ని ఆహ్లాదకరంగ గడపాలని, అందుకు ఒంటరితనాన్ని జయించాలని ,తద్వారా మానసికంగ దృఢంగ ఉంటారని న్యాయమూర్తి జి.భానుమతి అన్నారు. బుధవారం ప్రపంచ సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగ రామ్ నగర్ కొత్తగూడెంలో ఉన్న పెన్షనర్ భవన్ లొ ఏర్పాటుచేసిన న్యాయ చైతన్య కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వృద్ధాప్యం శాపం కాదని వృద్ధులు తమ జ్ఞానం మరియు అనుభవంతో మన సమాజాన్ని సుసంపన్నం చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవలసిన బాధ్యత వారి కుమారులు పైన ఉంటుందని, వారి పోషణను చూడకుండా నిరాధారణకు గురి చేసినట్లయితే సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ యాక్ట్ ప్రకారం ఆర్డీవో కోర్టులో దరఖాస్తును ఇవ్వడం ద్వారా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ మలిదశలో వారు కోరుకునేది చిన్న పలకరింపు మరియు ఆత్మీయత అని తెలిపారు. న్యాయ సంబంధమైన సమస్యలు ఏమైనా ఉంటే డిస్ట్రిక్ట్



లీగల్ సర్వీసెస్ అధారిటీ కు దరఖాస్తును ఇవ్వడం ద్వారా ఉచితంగ పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, పెన్షనర్స్ భవన్, చుంచుపల్లి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పాపన్న, సురేష్, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, అసిస్టెంట్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలు వితరణ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షర%శీ% న్యూస్) ఆగస్టు 21 :**

మండలంలో ని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన రెగుల అనసూర్యమ్మ కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు క్రీడా పరికరాలను అందజేశారు. బుధవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఆడుకోవడానికి క్రీడా పరికరాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆటవస్తువులను అందజేశారు. ఈసందర్భంగా రేగుల అనసూర్యమ్మ కృష్ణారెడ్డిల కుమారులు సంపత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, స్వామి రెడ్డి, నగేష్ రెడ్డిలు మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతమ గ్రామంలోని పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మాధవి మధు, మాజీ ఉపసర్పంచ్ గంప కుమార్, ప్రధానోపాధ్యాయులు గౌరీశ్వరి, ఉపాధ్యాయులు నర్సింహులు, కార్యదర్శిలు సంపత్, గుంటి సందీప్, కారోబార్ అఖిల్, అంగన్వాడీ టివీర్ స్వర్ణలత, గ్రామ పెద్దలు గంపల సోమయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాలో 47 మంది హెడ్ మాస్టర్లకు షోకాజ్ ఝులక్

## షోకాజ్ నోటీసులిచ్చిన కలెక్టర్

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) ఆగస్టు 21 :**



జనగామ జిల్లాలోని వివిధ పాఠశాలలో విద్యార్థుల హాజరు 25 శాతం కంటే తక్కువగా ఉన్నందుకు ఏకంగా 47 మంది ప్రధానోపాధ్యాయులకు షో కాజ్ నోటీసులను జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రజ్వాన్ భాషా ఆదేశాల మేరకు జిల్లా విద్యాధికారి తాజాగా ఈ షాకాజ్ నోటీసులు ఇచ్చారు. అంతటితో ఆగకుండా 60 కంటే ఎక్కువ మంది ఉపాధ్యాయులకు సీల్ లీవ్ లను మంజూరి చేసినందుకు హెడ్ మాస్టర్ లను బాధ్యులుగా చేస్తూ ఏడుగురు హెడ్ మాస్టర్ లకు జనగామ జిల్లాలో కలెక్టర్ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేశారు. మొత్తం 54 మంది హెచ్ఎంలకు జిల్లా విద్యా శాఖ అధికారి రాము షోకాస్ నోటీసులు జారీ చేశారు. షో కాజ్ నోటీసులు అందుకున్న వారిలో ప్రాథమిక, హై స్కూల్ హెడ్ మాస్టర్ లు ఉన్నారు.

# ఇన్ఫార్మర్ నెపంతో దళిత మహిళను హతమార్చడం హేయమైన చర్య

## దళితురాలైన “రాధను” ఎందుకు చంపారో సమజానికి మావోయిస్టులు సమాధానం చెప్పాలి జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.21/ అక్షరం న్యూస్**




ఇన్ఫార్మర్ నెపంతో దళిత మహిళను హతమార్చడం హేయమైన చర్య అని, దళితురాలైన “రాధను” ఎందుకు చంపారో మావోయిస్టులు సమాధానం చెప్పాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన చెన్నాపురం గ్రామ శివారులో స్థానికుల సమాచారం మేరకు ఒక మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించడం జరిగిందని జిల్లా ఎస్పీ వివరించారు. బంటి రాధా అలియాస్ నీల్సు అను 25 సంవత్సరాల మహిళను మావోయిస్టులు అతికిరాతకంగా చంపి అక్కడ పడివేశారని, మృతురాలి గురించి వివరాలు సేకరించగా హైదరాబాద్ వాస్తవ్యురాలైన రాధ ఇంటర్మీడియట్ (డిఎం.ఎల్.టి) చదివి 2018లో మావోయిస్టు పార్టీలో చేరిందని, ఈమె ఏఓబి లో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీలో ఏరియా కమిటీ మెంబర్ గా పని చేస్తున్నదని విచారణలో తేలిందాని, మావోయిస్టు పార్టీ నాయకుల వేధింపులు తట్టుకోలేక పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలవాలనుకున్న బంటి రాధా ను పోలీసులకు సమాచారం అందిస్తున్నదనే నెపంతో అతి కిరాతకంగా చంపడం హేయమైన చర్య అని, సమన్యాయం, సామాజిక న్యాయం అంటూ మాటలు చెప్పే మావోయిస్టు పార్టీ నాయకులు, లొంగిపోవాలనుకునే ఇతర సభ్యులను ఎందుకు వదిలేస్తున్నారు అని ప్రశ్నించారు. దళితురాలైన రాధను ఎందుకు చంపారో సమాజానికి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

# ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ తో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

సీపీ ఎం . శ్రీనివాస్
నేరాలు తగ్గేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలి
బిపెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన సీపీ


**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 21 అక్షరం న్యూస్**

నేరాల చేదనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని రామగుండం పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాస్,( ఐజి) అన్నారు. రామగుండం పోలీసు కమిషన రేట్ పరిధి పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులతో కమిషనరేట్ హెడ్ క్వార్టర్లో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరస్థులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోక్సో కేసు లతో పాటు ఎన్డీపీఎస్ చట్టం కింద నమోదు చేసిన కేసులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల పురోగతిపై ఆడిగి తెలుసుకున్నారు. విచారణ వెంటనే పూర్తి చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేయాలన్నారు. నిందితులకు శిక్ష పడేవిధంగా విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటిం చాలని సూచించారు. శాస్త్రీయ పరిశోధన ద్వారా కేసులను సమగ్రంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని, విచారణలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం పనికిరాదన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీజీపీ అడ్మిన్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, సిసి అర్బీ ఇన్స్పెక్టర్ స్వామి, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, పెద్దపెల్లి సబ్ డివిజన్ కు సంబంధించిన సీఐలు ఎస్సైలు పాల్గొన్నారు.




# సెంట్రల్ కిచెన్ విధానం రద్దు చెయ్యాలి

## వంట కార్మికులకు పని భద్రత కల్పించాలి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి : నారాటి ప్రసాద్




**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఆగస్టు.21/ అక్షరం కలెక్టరేట్ న్యూస్:**

సెంట్రల్ కిచెన్ విధానం రద్దు చెయ్యాలని, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. బుదవారం మధ్యన బోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థి తరగతితొ సంబంధం లేకుండా మెనూ చార్జీలు 25 రూపాయలు ఇవ్వాలని, 23 సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికుల ను వివిధ కారణాలతో తొలగించ కుండా ప్రత్యేక జిఓ విడుదల చెయ్యాలని, కోడిగుడ్డు నిత్యావసర వస్తువులు ప్రభుత్వమే సరఫరా చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీ మేరకు వేతనాలు రూ.10 నెలకు పెంచాలని, హరే రామ.. హరే క్రిష్ణ ఫౌండేషన్ కు మధ్యన బోజన పథకం అప్పచెప్పి ఆలోచన విరమించుకోవాలని, రాష్ట వ్యాప్తంగా ఉన్న 54200 మంది వంట కార్మికులకు పని భద్రత కల్పించాలని ఆయన కోరారు. అనంతరం జిల్లా విద్యా శాఖ అధికారి వేంకటేశ్వర చారి కు సమస్యలతో కుడిన వినతి పత్రం అందేశారు. ఈ ధర్నాలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లిఖార్జున్, యూనియన్ జిల్లా అధ్యూరాలు పుష్పవతి, కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి, నాయకులూ ప్రభావతి, మంగా, రమాదేవి, బుజ్జమ్మ, పద్మా, శ్రీదేవి, కాంతమ్మ, చిలకమ్మా, జ్యోతి ,అరుణ, జుబేదా, కుమారి ,విజయ, రమణ, లక్ష్మి, లలిత, అరుణ ,మమత ,సమ్మక్క, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో నమోదు చేయాలి

## బి.ఎల్.ఓ లు ఇంటింటి సర్వే చేపట్టాలి

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -21(అక్షరం న్యూస్ )**

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ పకడ్బందిగా రుపొందించాలని తహసీల్దార్ సురేష్, స్పెషల్ సమ్మరి రివిజన్ శిక్షకులు తెలియజేసారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో మండల బీ ఎల్ ఓ లతో సమావేశం ఏర్పటు చేశారు బీ .యల్.ఓ.లకు ఓటర్ లిస్ట్, ఫారం 6,7,8లు ఇవ్వాలని వాటిని ఎలా పూరించాలి, వాటికీ ఎ డాక్యుమెంట్ కావాలో తెలియపర్చారు అలాగే ఫారం 6 ద్వారా కొత్త ఓటర్ల వయస్సు జాగ్రత్తగా పరిశీలించాలని, ఫారం 7 ద్వారా తొలగింపులైన మరణించిన వారి వివరాలు, శాశ్వత నివాస మార్పులు, ఫారం 8 ద్వారా మార్పులు చేర్పులు చేపించాలన్నారు.దరఖాస్తులని క్షేత్ర స్థాయి లో పరిశీలించాలని తిరస్కరణకు గురైన దరఖాస్తుల కారణాలను తెలియపర్చాలని, ప్రతి ధరఖాస్తు పై బి.యల్.ఓ, ఎ.ఈ.ఆర్.ఓ, ఈ.ఆర్.ఓ. ల సంతకాలు ఖచ్చితంగా ఉండాలని సూచించారు. ఓటర్ జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలు తొలగించి ఓటల్ రా నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమం లో తహసీల్దార్ నరేష్.బూత్ లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు




# వర్షానికి కూలిన ఇల్లు




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -21(అక్షరం న్యూస్ )**
మండలంలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి చీకోడ్ గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన పిట్ల నర్సింలు ఇల్లు కూలిపోయింది ఆ సమ యంలో కూలిన ప్రదేశంలో ఎవరూ ఇంట్లో లేనందున పెనుప్రమాదం తప్పింది. ప్రభుత్వం పరిహారం అందించాలని బాధితురా లు కోరింది. నాయకులు బాధితులను పరామర్శించి తహసీల్దార్‌కు విషయం తెలియ పరిచారు. బాధితురాలు చాలా బీదరాలని భర్త మృతిచెందగా ఇద్దరు పిల్లలతో జీవిస్తోందని, ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలని వారు కోరారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి:**
**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**పోత్గల్ పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**







**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -21(అక్షరం న్యూస్ )**
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ, దవాఖానకు వచ్చే రోగులకు సంబంధించిన అన్ని వైద్య పరీక్షలు.. వైద్యం ఇక్కడే అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.బుధవారం ముస్తాబాద్ మండలం పోత్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పీహెచ్ సీ)ను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రక్త పరీక్షలు చేసే ల్యాబ్, ఫార్మసీ, వాక్సినేషన్ రూం, ఓపీ చెక్ చేసే గదిని, ఓపీ రిజిస్టర్ ను పరిశీలించి, రోజు ఎంత మంది రోగులు హాస్పిటల్ కు వస్తున్నారో డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదము ఉందని, వైద్యులు, సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని రకాల సీజనల్ జ్వరాలకు సంబంధించిన రక్తం పరీక్షలు ఇక్కడే చేయాలని, కావాల్సిన కిట్లు, పరికరాలు అందజేస్తామని తెలిపారు. కుక్క, కోతి దాడులతో వచ్చే వారి వివరాలు ఎప్పటికప్పుడు పంపించాలని ఆదేశించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఇంకా ఏమైనా అవసరం ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం గూడెంలోని ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఓపీ రిజిస్టర్ తనిఖీ చేసి, రోజు ఎందరు రోగులు వస్తున్నారని? సీజనల్ వ్యాధుల వ్యాప్తి పై అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి సమీపంలోని అంగన్వాడీ కేంద్రానికి చేరుకొని, పిల్లల హాజరు రిజిస్టర్ ను, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు పరిశీలించారు.వీరితో పోత్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు గీతాంజలి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదానీకి దాసోహమన్న మోడీ ప్రభుత్వం

**ఆదానీకి అనుకూలంగా ప్రభుత్వ నిర్ణయాలు**
**ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్న మోడీ**
**నిరసనగా 22న కాంగ్రెస్ ఆందోళనలు: మధుయాష్కీ**



హైదరాబాద్,ఆగస్ట్21: ఆదానీ మోడీ బంధానికి నిరసనగా కాంగ్రెస్ నేడు ధర్నాలకు పిలుపునిచ్చింది. వ్యాపారస్తుల మద్దతుతో మోడీ అధికారంలోకి వచ్చారని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మధుయాష్కీ గౌడ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్ట 22న ఈడీ కార్యాలయాల వద్ద కాంగ్రెస్ ఆందోళన చేయాలని నిర్ణయించామని తెలిపారు. ప్రభుత్వ సంస్థలను ఆదానీకి పనికొచ్చే విధంగా మార్పు చేశారని విమర్శించారు. ఎన్డీటీవీ, అంబుజా సిమెంట్, జీవీకే గ్రూప్స్‌పై ఈడి దాడి చేస్తే.. అన్ని కంపెనీలు ఆదాని పరమయ్యాయన్నారు. అల్ట్రాటెక్ సిమెంట్‌పై ఆదానిపై కామెంట్ చేస్తే సీబీఐ రైడ్ చేసిందన్నారు. ఆదాని కంపెనీల్లో ఎస్‌బీఐ, ఎల్ఐసీ షేర్లు పెడుతున్నాయని... ఎవరి ప్రోద్బలంతో ఆదాని కంపెనీల్లో ఎస్‌బీఐ, ఎల్ఐసీషేర్లు పెడుతున్నదో ఎంక్వయిరీ చేయాలని డిమాండ్ చేశారు. మోడీ విదేశీ పర్యటనలో కూడా ఆదానిని తీసుకొని వెళ్లి కాంట్రాక్టులు ఇప్పిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. మోడీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేయాలని నిర్ణయించామన్నారు. ఆదాని, అంబానీలతో వ్యాపారాలకు మోడీ అండదండలు ఇస్తున్నారని...మాట వినని కార్పొరేట్ సంస్థలను ఈడి, ఐటీలతో రైడ్స్ చేయిస్తూ బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన జీవీకే గ్రూప్స్, కృష్ణపట్నం పోర్ట్ వాళ్ళని బెదిరించారన్నారు. మోడీ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈడీ కార్యాలయాల ఎదుట ఆందోళన చేస్తామని ప్రకటించారు. దేశంలోనే కాకుండా శ్రీలంక, బంగ్లాదేశ్ దేశాల్లో ఆదాని గ్రూప్స్‌కే కంపెనీ అనుమతులు ఇవ్వాలని మోడీ ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. దేశ సంపదను ఆదాని గ్రూప్స్ ద్వారా బయట దేశాలకు తరలిస్తున్నారన్నారు. మనీలాండరింగ్‌కి పాల్పడుతున్నారని మండిపడ్డారు. మోడీ, ఆదాని, సెబీ చైర్ పర్సన్ ముగ్గురు కలిపి దేశ సంపదను దోచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాని కోసం
మోడీ, సెబీ చైర్ పర్సన్ పని చేస్తున్నారని.. దీని పరిష్కారం కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని.. అప్పుడే ఇందులో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని కాంగ్రెస్ నేత వ్యాఖ్యలు చేశారు.
త 10 ఏళ్లుగా మోడీ రాజ్యాంగమైన సంస్థలను ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. ఆయన ప్రాణమిత్రులకు మొత్తం దేశాన్ని కట్టబెట్టారన్నారు. ఆదానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. మోడీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచే అదానీతో సంబంధాలు ఉన్నాయన్నారు. ఆదాని వ్యాపార అభివృద్ధికి మోడీనే కారణమని... మోడీ అవినీతిపై ఎక్కడ మాట్లాడనివ్వరన్నారు. పార్లమెంట్‌లో మైకులు కట్ చేస్తున్నారని అన్నారు. మోడీ అవినీతిపై నేడు దేశ వ్యాప్తంగా అన్ని రాష్టాల్లో మీడియా సమావేశాలు పెట్టామన్నారు. ప్రభుత్వ సంస్థలను అదానీ సంస్థల అభివృద్ధి కోసం వాడుకుంటున్నారని మధుయాష్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నిగ్రహం కోల్పోతున్న నేతలు !

విగ్రహాల సంగతి ఎలా ఉన్నా..నేతలకు నిగ్రహం ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వదిలేద్దామని అంతా అనుకుంటారు. కానీ అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో తప్పులు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీద ఎంతగా కోపం ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా..ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుషపదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. మొన్నటి ఎన్నికల సమయంలో ఎపి సిఎంగా ఉన్న జగన్, ఆయన అనుచరులు కూడా బూతులు మాట్లాడారు. తాము పదవుల్లో ఉన్నామన్న జ్ఞానం లేకుండా మాట్లాడారు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. ఇప్పుడు తెలంగాణలో విగ్రహాల గొడవ నడుస్తోంది. గతంలో కూడా ఇలాంటిదే నడిచింది. పాలకులకు విగ్రహాల మీద ఉన్న శ్రద్ధ.. ప్రజల సమస్యలపైన లేదు. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. ఇంకా వాటిని కాంగ్రెస్ గుర్తించనే లేదు. వాటిపైన దృష్టిని కాస్తా ఇప్పుడు విగ్రహాల మీదకు మరల్చారు. ఎదుటి వారితో సై అంటే సై అనేలా మాటల తూటాలు పేలుతున్నారు. తాజాగా తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం వ్యవహారం ఇప్పుడు దుమారానికి కారణమయ్యింది. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలను కున్నామని బిఆర్‌ఎస్ వాదిస్తోంది. కానీ అక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలని అధికార కాంగ్రెస్ నిర్ణయించింది. నిజానికి తెలంగాణ కోసం పోరాడిన, అమరులైన వారు ఎందరో ఉన్నారు. వారెవ్వరూ విగ్రహాలు పెట్టించుకునేంత స్థాయికి రాలేదు. ఎందుకంటే నేతలు వారి త్యాగాలను గుర్తించిన సందర్భాలు లేవు. కనీసం ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారిని కూడా గుర్తించలేదు. ఇదే సందర్భంలో ఇప్పుడు రాజీవ్ విగ్రహం పెట్టాల్సిన అవసరం లేదు. అయితే స్వామి భక్తి చాటుకోవాల్సిన అవసరం కాంగ్రెస్‌లో ఎప్పుడూ ఉంటుంది. విగ్రహాలు పెట్టడం లేదా పథకాలకు పేర్లు పెట్టడం ద్వారా కాంగ్రెస్ పెద్దలను ఎప్పుడూ కొలిచే పద్దతి ఒకటి ఉంది. కాంగ్రెస్‌లో ఇలాంటి పనులు చేస్తుండాలి. లేకపోతే అధిష్ఠానం కోపానికి గురికాక తప్పదు. కాంగ్రెస్‌లో నెహ్రూ వారసులను స్మరిస్తూ పోవాలి. రేవంత్ రెడ్డి కూడా ఇలా చేయాల్సిందే. చేయకుండా ఉండలేరు కూడా. అందుకే తెరపైకి రాజీవ్ విగ్రహం వచ్చి చేరింది. గతంలో వైఎస్ కూడా ఇలాగే చేశారు. చంద్రబాబు హయాంలో ఉమ్మడి ఎపిలో రాజధానిగా ఉన్న హైదరాద్ నెక్లెస్ రోడ్డును అందంగా తీర్చి దిద్దారు. పార్కులు కట్టారు. ఇలా ప్రసాద్ ఐ మాక్స్ పక్కన చక్కని సర్కిల్ ఏర్పాటు చేసి, పూలవనంగా తీర్చి దిద్దారు. వైఎస్ సిఎం అయ్యాక అక్కడ ఇందిరాగాంధీ విగ్రహం పెట్టారు. ఇప్పుడు అక్కడ ఆ విగ్రహం ఉంది. విమానాశ్రయానికి రాజీవ్ పేరు పెట్టారు. క్రికెట్ స్టేడియానికి కూడా రాజీవ్ పేరు పెట్టారు. ఇలా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే స్వామిభక్తి చాటుకునేందుకు ఇలాంటి పనులన్నీ చేస్తూ పోవాలి. ఈ క్రమంలోనే ఇప్పుడు రేవంత్ వంతు వచ్చింది. అందుకే సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహం పెట్టాలని తనవంతుగా భక్తిని చాటుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ నిర్ణయాన్ని సహజంగానే బిఆర్‌ఎస్
వ్యతిరేకించింది. తాము మళ్లీ అధికారంలోకి రాగానే విగ్రహాన్ని తొలగిస్తామని, రాజీవ్ పేరు ఉన్న విమానాశ్రయానికి లోకల్ లీడర్ల పేరు పెడతామని కెటిఆర్ ఘాటుగానే హెచ్చరించారు. రాజీవ్‌కు తెలంగాణకు సంబంధమేమిటని ప్రశ్నించారు. ఈ క్రమంలో సిఎం రేవంత్ రాజీవ్ జయంతి సభ వేదుకగా ఘాటు విమర్శలు చేశారు. రాజీవ్ విగ్రహం పెడితే తొలగిస్తామని కొందరు మాట్లాడుతున్నారు, 'చేతనైనే ఆ విగ్రహాన్ని టచ్ చేయండి.. అంతు చూస్తాం' అని సిఎం రేవంత్‌రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. అధికారం పోయినా బిఆర్‌ఎస్ నాయకుల్లో కొందరికి అహంకారం తగ్గడం లేదని కూడా మండిపడ్డారు. పనిలోపనిగా
సచివాలయం ఎదుట కెసిఆర్ విగ్రహాన్ని పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న మీరు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని కూడా బిఆర్‌ఎస్‌ను ప్రశ్నించారు. పదేళ్లలో ఏనాడూ విగ్రహం పెట్టాలన్న ఆలోచన రాని వాళ్లకు ఈరోజు రాజీవ్ విగ్రహాన్ని పెడితే ప్రశ్నించే నైతిక హక్కు లేదని అన్నారు. డిసెంబర్ 9వ తేదీలోపు సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం కూడా పెడతామని సిఎం రేవంత్ ప్రకటించారు. ఈ విగ్రహాన్ని సచివాలయం లోపలే పెడతామని కూడా స్పష్టం చేశారు.
రాజీవ్ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తాం అంటూ..కొంచెం పరుష పదజాలంతోనే విమర్శలు చేశారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తామని హెచ్చరించారు. బిఆర్‌ఎస్ నాయకులు విచక్షణ కోల్పోయి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం సామాజిక బహిష్కరణ చేస్తుందని హెచ్చరించారు. రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని మంగళవారం ప్రారంభించాలని ముందుగా నిర్ణయం తీసుకున్నా మని, కానీ, ఇంకా కొన్ని పనులు మిగిలి ఉండటం మూలంగా దానిని వాయిదా వేసుకున్నామని తెలిపారు. రాజీవ్ గాంధీ విగ్రహం అమరవీరుల జ్యోతి పక్కన ఉండటం సముచితం అనికూడా సమర్థించుకున్నారు. అలాగే రాజీవ్ దేశానికి చేసిన సేవల గురించి కూడా ప్రస్తావించారు. చివాలయం ముందు దొంగలకు, తాగుబోతులకు స్థానం లేదని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి విమర్శలు కూడా చేశారు. ఇదే సందర్భంలో పలు విమర్శలు కూడా చేశారు. ఎన్నికల సమయంలో ఇలాంటి భాష వాడితే తప్పులేదు. కానీ ఇప్పుడు ఇలాంటి భాష అవసరం లేదు. అలాగే రాజీవ్ విగ్రహం కూడా అవసరం లేదు. సచివాలయం ముందు ఇంకెవరిదైనా... లేకపోతే ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారి విగ్రహం పెట్టివుంటే హుందాగా ఉండేది. తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగగా ఉండేది. రాజీవ్‌కు ఇప్పుడు కొత్తగా ఇవ్వాల్సిన గౌరవం ఏమీ లేదు. ఆయనకు దక్కాల్సిన గౌరవం దక్కింది. అదే సందర్భంలో సిఎంగా ఉన్న రేవంత్ రెడ్డి నిగ్రహంతో ఉండాలి. పరుషంగా మాట్లాడడం వల్ల సిఎం హుందాతనాన్ని కోల్పోతారు. ఇదికూడా గమనించాల్సి ఉంది.

# 50లక్షల సభ్యత్వ నమోదు లక్ష్యం

## కదనరంగంలోకి దిగుతున్న బిజెపి గణం

హైదరాబాద్,ఆగస్ట్21: కేంద్రంలో మూడోసారి అధికారం దక్కించుకున్నాక సంస్థాగత ఎన్నికలపై బిజెపి నేతలు దృష్టి సారించారు. కమలం పార్టీలో సంస్థాగత సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. దేశవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంతో దీన్ని ప్రారంభించబోతున్నారు. ఇప్పటికే బీజేపీ సభ్యత్వ నమోదు అభియాన్‌పై ఢిల్లీలో వర్క్ షాప్ జరిగింది. సభ్యత్వ నమోదుపై శిక్షణ ఇచ్చారు. సభ్యత్వ నమోదు విధివిధానాలు పార్టీ నాయకత్వం ప్రకటించింది. బుధవారం తెలంగాణ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభం అయ్యింది. సభ్యత్వ నమోదుకు సంబంధించి తెలంగాణలో 12 మందితో ఓ కమిటీనీ
కూడా నియమించారు. ఇందులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులతో పాటు పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు. తెలంగాణలో సభ్యత్వాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి సంస్థాగత కమిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ డ్రైవ్‌ను సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభించే అవకాశం ఉంది. సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 25 వరకు మొదటి విడత, అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 15 వరకు రెండో విడత సభ్యత్వ నమోదు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక క్రియాశీల సభ్యత్వం నమోదును అక్టోబర్ 16 నుంచి అక్టోబర్ 31 వరకు ఉండే ఛాన్స్ ఉంది. నవంబర్ 1 నుంచి నవంబర్ 10 వరకు ప్రాథమిక, క్రియాశీల సభ్యత్వం రిజిస్టర్ తయారీ చేస్తారు. ఈసారి తెలంగాణలో దాదాపు 50 లక్షల సభ్యత్వం చేయించాలన్న లక్ష్యం దిశగా బీజేపీ ముందుకు వెళ్తోంది. మెంబర్ షిప్ డ్రైవ్ తర్వాత సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. కింది స్థాయి నుంచి పార్టీ అంతర్గత ఎన్నికలు జరగనున్నాయి. బూత్ కమిటీ అధ్యక్షుల ఎన్నిక మొదట జరుగుతుంది. తర్వాత మండల కమిటీ, జిల్లా కమిటీ అధ్యక్షుల ఎన్నిక వరస క్రమంలో నిర్వహిస్తారు. ఆపై రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక డిసెంబర్?లో జరిగే అవకాశం కనిపిస్తోంది. దేశంలో సగానికిపైగా రాష్టాల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక పూర్తయితే జాతీయ అధ్యక్ష ఎన్నిక జరుగుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు నేరుగానే అధ్యక్షుల ఎంపిక చేస్తున్న కమల అధినాయకత్వం.. మిగిలిన రాష్టాలకు తొందరపడకుండా ఎన్నిక ప్రక్రియ ద్వారానే అధ్యక్షుల ఎంపిక పూర్తే చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికల తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి కిషన్ రెడ్డి రెండోసారి కేంద్రమంత్రి కావడంతో ఆయన ప్లేస్?లో కొత్త అధ్యక్షుడు వస్తారని జోరుగా ప్రచారం సాగుతోంది. పలువురి పేర్లు కూడా రేసులో ముందున్నాయని. మరికొంత మంది పేర్లు కన్ఫర్మ్ అయ్యాయని వార్తలు చక్కర్లు కొట్టాయి. అవే పేర్లతో సంస్థాగత ఎన్నికల్లోనే కొత్త అధ్యక్షుని ఎన్నిక ఉంటుందని పార్టీనేతలు అంటున్నారు.



# అభయం ఇస్తూ..ఆశీర్వదించేలా..

## హ్యూస్టన్ హనుమత్ విగ్రహం

హ్యూస్టన్,ఆగస్ట్21:అమెరికాలోని హ్యూస్టన్ నగరం..దివ్య సాకేతంగా మారింది. ఆంజనేయ నామ స్మరణతో మారుమోగింది. శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో..హ్యూస్టన్ నగరంలోని దివ్య అష్టలక్ష్మి ఆలయంలో భవ్యమైన అభయ హనుమాన్ విగ్రహం ఆవిష్కృతమైంది. స్టాట్యూ ఆఫ్ యూనియన్‌గా వ్యవహరిస్తున్న 90 అడుగుల అభయ హనుమాన్ విగ్రహం.. అమెరికాలో మూడో అతిపెద్ద విగ్రహంగా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పుడీ విగ్రహం దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో కనిపిస్తోంది.
ఈశ్వర చైతన్యం రాముడి రూపంలో పరమాత్మగా ఆవిష్కారమైతే.. ఆ దైవీగుణ సంపన్నతను లోకానికి చాటి చెప్పడానికి హనుమంతుడు అవతరించాడని జీయర్ స్వామి ఉపదేశించారు.. వేద హృదయమై రామాయణం భాసిల్లితే.. ఆ వేద ధర్మాన్ని ప్రతిఫలింపజేయడానికి వేదమూర్తిగా వాయుపుత్రుడు వ్యక్తమయ్యాడు. ఇప్పుడు పవనసుతుడు హ్యూస్టన్ నగరంలో 90 అడుగుల మహా విగ్రహమై భాసిల్లుతున్నాడు. అగ్రరాజ్యం నుంచి సనాతన భారత ఆధ్యాత్మిక వైభవాన్ని లోకానికి చాటుతున్నాడు. సీతారాముల కథను సుందరమయం చేసినవాడు హనుమంతుడు. సీతారాములను కలిపిన సేతువు ఆంజనేయుడు! హ్యూస్టన్ వేదికగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి చేతుల మీదుగా ఆవిష్కృతమైన అభయ హనుమాన్ విగ్రహం కూడా.. చైతన్య రూపమై..వేద హృదయమై..వేద ధర్మన్ని అర్థం చేసుకోవడానికి దోహదం చేస్తుంది. భక్తి భావన, కార్యసాధన, ఆత్మశోధన, నిరుపమాన స్వామి ఆరాధనలకు సాకార రూపం.. ఆంజనేయుడు! రామ కార్య నిర్వహణలో నిబద్ధతను చాటినవాడు హనుమంతుడు. సీతా శోకాన్ని నివారించి, ఆమెకు ఆనందాన్ని అందించిన ప్రసన్న మూర్తిగా ఆంజనేయుడు వర్ధిల్లాడు. ఇలా ఎందరో జీవితాలకు సుందరత్వాన్ని ఆపాదించిన దివ్య సుందరుడు-హనుమంతుడు. ఇప్పుడా సుందర చైతన్యతత్వం..అభయ హనుమాన్ రూపంలో హ్యూస్టన్ నగరంలో ఆవిష్కృతమైంది. భక్తి తత్పరతకు ప్రతిరూపంగా మారుతి కొలువుదీరాడు. హ్యూస్టన్ అష్టలక్ష్మి ఆలయ వేదికగా..90 అడుగుల ఎత్తులో.. యావత్ లోకానికి హనుమంతుడు అభయహస్తం ఇస్తున్నట్టుగా ఉంది ఆ దివ్య తేజస్సు! సకల గుణ సమన్వయ రూపధారిగా, అఖిల దేవతా శక్తుల ఏకీకృత వజ్రాంగ దేహుడిగా రామాయణంలో హనుమను వాల్మీకి మహర్షి దర్శించాడు. శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామి




అమృత హస్తాలతో లోకార్పణ కావించిన 90 అడుగుల స్టాట్యూ ఆఫ్ యూనియన్ కూడా.. యావత్ ప్రపంచాన్ని ఏకం చేసే సనాతన చైతన్యంతో.. పంచభూతాల తేజస్సుతో..భారతీయ వసుధైక కుటుంబ భావనకు ప్రతీకగా భాసిల్లుతోంది. పంచ మహా శక్తుల సమన్వయంతో ఆంజనేయుడు పరిఢవిల్లుతున్నాడు. ప్రతికూల సంహార శక్తికి నృసింహతత్వాన్ని.. జ్ఞాన గరిమకు హయగ్రీవ అంశను.. అనంత వేగశక్తికి గరుత్మంతుడిని.. ఆపదుద్దారక తత్వానికి వరాహమూర్తిని.. శ్రేయో సంధాయకతకు వానర రూపాన్ని.. విరాట్ రూప హనుమ తనలో నిక్షిప్తం చేసుకున్నాడు. లంక అనే శ్రీనగరిలో శ్రీచక్ర రాజ నిలయగా భాసిల్లే సీతామహాలక్ష్మిని.. తన సాధనా పటిమతో, అనిర్వచనీయ తపోదీక్షతో దర్శించి, తరించాడు. అందుకే హనుమను.. మహాదేవీ అనుగ్రహ
భవ్య రూపుడిగా.. కపిల తంత్రం అభివర్ణించింది. సత్య చైతన్య రూపమై..వేద హృదయమై..వేద ధర్మన్ని అర్థం చేసుకోవడానికి స్టాట్యూ ఆఫ్ యూనియన్ దోహదం చేస్తుంది. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి.. సర్వోత్కృష్టమైన ఉపాసనా సంవిధానంతో..హ్యూస్టన్ నగరంలోని అష్టలక్ష్మి ఆలయంలో.. అభయ హనుమాన్ విగ్రహాన్ని శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి లోకార్పణం గావించారు!

# జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేతపై స్టే నిరాకరణ

## కూల్చివేతలపై హైడ్రా పరిధిని ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్,ఆగస్ట్21: జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ ప్రదీప్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఫాంహౌస్ కూల్చివేయకుండా స్టే ఇవ్వడానికి నిరాకరించిన ఉన్నత న్యాయస్థానం.. నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. వాదనల సందర్భంగా హైడ్రాకు ఉన్న పరిధి గురించి చెప్పాలని ఏఏజీ ధర్మాసనం సూచించింది. హైడ్రా కూల్చివేతలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ఇప్పటి వరకు హైడ్రా ఎన్ని కట్టడాలు కూల్చివేసింది, ప్రతి కూల్చివేతలోనూ నిబంధనలు పాటించారా? దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని ఏఏజీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ణయించారా? అని ప్రశ్నించింది. హైదరాబాద్ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోందని, ఆక్రమణలు ఎక్కువయ్యాయని ఏఏజీ కోర్టు దృష్టికి తెచ్చారు. ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువులను రక్షించడానికి హైడ్రా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకొని హైడ్రా పనిచేస్తుందన్నారు. స్థానిక సంస్థల ద్వారా నోటీసులు ఇచ్చిన తర్వాతే అక్రమ కట్టడాలు కూల్చివేస్తున్నామని తెలిపారు. ఈ పిటిషన్‌కు విచారణర్హత లేదని, కొట్టివేయాలని కోరారు. 2014లో జన్వాడలో ఫాంహౌస్ ఏర్పాటు చేశారని, 2019లో ప్రదీప్ ఫామ్‌హౌజ్ కొనుగోలు చేసినట్టు పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు ఫాంహౌస్ ఎందుకు కూల్చాలనుకుంటున్నారు? ఇన్నేళ్లుగా అధికారులకు ఎఫ్‌టీఎల్ గుర్తుకు రాలేదా? అని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువుల ఎఫ్‌టీఎల్‌ను నోటిఫై చేస్తే ఆ వివరాలు ఇవ్వాలని సూచించింది. ప్రాథమికంగా నోటిఫై చేశామని.. తుది నివేదిక రూపొందించే పనిలో ఉన్నామని ఏఏజీ తెలిపారు. జన్వాడ ఫాంహౌస్ ఎఫ్‌టీఎల్‌కు సంబంధించిన వివరాలు కూడా సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది.



# ఒక ఛాయాచిత్రం కోటి భావాల వ్యక్తీకరణకు సజీవం

**ఫోటోగ్రాఫర్' పల్లవి' ముత్యాలప్రభాకర్ రెడ్డి ప్రత్యేక కథనం అక్షరం దినపత్రికలో – వందల పేజీలు రాసిన వేల అనుభూతులతో వర్ణించిన కలిగించని అనుభూతి ఒక ఛాయాచిత్రంతో ఆవిష్కరించవచ్చు**













**రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్/ ఆగస్ట్ :21**

మనిషి మనో పలకంపై దృశ్యం ఆవిష్కరించినప్పుడే కలిగే ఆనందం మరెందులను కనిపించదు అదే భాష కందని భావాలు కలిగించే ఫోటోగ్రఫీ వివిధ రంగాల్లో నేడు ఫోటోగ్రఫీ వేగంగా విస్తరిస్తుంది గతంలో కేవలం బ్లాక్ అండ్ వైట్ ఉండే ఛాయ చిత్రాలు నేడు ఆధునిక టెక్నాలజీతో అనేక హంగులతో రూపుదిద్దుకుంటున్నాయి అందులో భాగంగానే రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ముత్యాల ప్రభాకర్ రెడ్డి వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి అవార్డులు సొంతం చేసుకున్నారు పల్లె జీవనాన్ని తన కెమెరాలు బంధిస్తూ మారుమూల ప్రాంతం నుంచి విభిన్న శైలిలో ఫోటోలు తీస్తూ అందరిని అబ్బర పరుస్తున్నారు

అరుదైన చిత్రాలను ఒడిసిపట్టే నైపుణ్యం కొందరికే ఉంటుంది అలాంటి వాటిల్లో ఒకరు ప్రభాకర్ రెడ్డి ఫోటోగ్రఫీ పై ఆసక్తితో పల్లవి పేరుతో ఒక స్టూడియోను ఏర్పాటు చేసుకున్నాడు వాస్తవానికి దగ్గరగా చాలా సహజంగా ఫోటోలు తీయడంలో మంచి పేరు ఉంది 34 ఏళ్లుగా ఫోటోగ్రఫీ ఫీల్డ్ లో ఉన్నాడు అందుకే పల్లవి అనే పేరు ఇంటి పేరుగా మారింది మనుషుల ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు జీవనస్థితి గతులను బంధిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరచుకున్నాడు తెలంగాణలోని నాగోబా జాతర గుస్సాడీ నృత్యాలు ఆదివాసీల జీవన విధానం పాపికొండల అందాలు ఒరిస్సాలోని బోండాస్ గదబా గిరిజన జీవన విధానం తెలంగాణా బతుకమ్మ సంబరాలు ఆడబిడ్డల ఆటపాటలు గ్రామీణ పిల్లల ఆటలను తన కెమెరాతో బంధిస్తున్నాడు తెలంగాణ టూరిజం శాఖ ముత్యాల ప్రభాకర్ రెడ్డి ప్రతిభను గుర్తించి అవార్డులు కూడా అందించారుసొంత ఊరు లో క్రాంతి ఫోటోస్ స్టూడియో ఫక్రుద్దీన్ దగ్గర పనీ మొదలు పెట్టి అప్పటికే ఊర్లో స్వాతి ఫోటో స్టూడియో అంటే పేరు కిషన్ సార్ అంటే టీచర్ కాదు మంచి ఫోటోగ్రాఫర్ వారి కొడుకు కందుకూరి రమేష్ బాబు తన క్లాస్మేట్ కావడంతో ఫోటోగ్రఫీ తనకి కొంచెం పరిచయమే ఆ కొంచెం పక్క ఊర్లో ఫోటో 1992 స్టూడియో ప్రారంభించాడు ఫోటో స్టూడియో పేరును తర్వాత తన బిడ్డ



పుట్టాక కూడా అంతకంటే మంచి పేరు ఇంకేది పల్లవి అని పేరు పెట్టుకున్నాడు ప్రభాకర్ రెడ్డి ఇండోర్ ఔట్డోర్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ తో బిజీగా ఉండే అక్కడి నుండి 1997 లో రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో తృతీయ బహుమతి బండి రాజన్ బాబు గారి చేతుల మీదుగా గా అవార్డుఅందుకున్నారు అప్పటినుండి ఇప్పటివరకు జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి అంతర్జాతీయ స్థాయి ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్నాడు నేషనల్ లెవెల్ కాంపిటీషన్లో గిరిజనుల జీవన విధానంపై తీసిన ఫోటోకు గోల్డ్ మెడల్ సాధించారు ఇంటర్నేషనల్ ఫ్లవర్ ఫెస్టివల్ విభాగంలో సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ ఎంసీ శేఖర్ గారు నిర్వహించిన పోటీలలో బ్రౌన్స్ మెడల్ సాధించారుగ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారంతా ఒకచోటే తన జీవన ఉపాధి వెతుక్కోవడానికి చాలా శ్రమించారు అందులో కుదురుకున్నాక జీవితాన్ని వికసింప చేసుకోవడానికి తనలోని తలసిచూచుకున్నారు మెల్లమెల్లగా కలజాడల్ని పట్టుకొని ఊరు నుంచి మొదలై మండలం నుంచి డివిజన్ నుంచి జిల్లా స్థాయి కూడా దాటి రాష్ట్రంలో మరియు జాతీయస్థాయిలో అడుగుపెడుతున్నారు ఒక రాజన్ బాబు కందుకూరి

కిషన్ సార్ ఎంసీ శేఖర్ ఓరవడిని అందుపుచ్చుకొని తమను తాము మలుచుకొని సరికొత్తగా అన్వేషించుకుంటున్నారు ఓరకంగా చెట్టు నీడ విస్తరించి నట్టు వీళ్ళు ఊరు నుంచి విస్తరిస్తున్నారు తన చిత్రాల్లోనూ ఆ నీడలు చూడవచ్చు చిత్రమేమిటంటే బాధ్యతల్ని ఎంత మాత్రం విస్మరించకుండా మరోవైపు తనలో దాగి ఉన్న సృజనను నిదానంగా పోషించుకుంటూ రావడం మౌనంగా ఎదగడం ఇదొక నిశ్శబ్ద రాగం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ముత్యాల ప్రభాకర్ రెడ్డి అంతే రాచర్ల గొల్లపల్లిలో పెట్టిన తన పల్లవి స్టూడియో తనకు ఆధారం మీరు చూస్తున్న చిత్రాలు ఆధారం వల్ల స్టూడియోకు కొనసాగింపుగా అంది వచ్చిన చిరు గ్యాలరి ఒక పల్లెటూరు ఆత్మీయ సరాగం







# రైతు ధర్నాను జయప్రదం చేయండి

**రుణమాఫీ అమలులో విఫలమైన ప్రభుత్వం ఎన్నికల హామీలు ఏమయ్యాయి..?**

**రాష్ట్ర మాజీ గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్.**



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఆగస్టు 21.**

రైతు ధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్ర మాజీ గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ రైతులకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, పొంతలు లేని మాటలతో ముఖ్యమంత్రి, మంత్రులు మాట్లాడం సిగ్గుచేటు అన్నారు. తమ ప్రభుత్వంలో రైతు బంధు పథకం ధర రెండు పంటలకు సకాలంలో రుణాలు అందజేసే వారమని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఇంతవరకు రైతులకు రైతుబంధు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యంగా వేరుస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు వరంగల్ సభలో ఆ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ సమక్షంలో తమ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీని చెప్పి, ప్రభుత్వం ఏర్పడి 8 మాసాలైనా రైతులకు రుణమాఫీ చేయడంలో విఫలమైందన్నారు. ఎన్నికల హామీలు చెప్పిన విధంగా గృహజ్యోతి, ఇంద్రమ్మ ఇల్లు తదితర పథకాలు అమెరికా నోచుకోలేదని విమర్శించారు. నేడు జిల్లా కేంద్రంలోని తాసిల్దార్ కార్య మీదట తలపెట్టిన రైతు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**... రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**సింగల్ యూజ్ ఫిల్టర్ ద్వారా రోగులకు డయాలసిస్ సేవలు**

**రోగుల సంఖ్య ఆధారంగా అవసరమైన పరికరాల స్టాక్ ముందస్తుగా అందుబాటులో ఉండాలి**

**మంథని ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి**

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు – 21 అక్షరం న్యూస్**



డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇన్ ఫేక్షన్ వచ్చే ప్రమాదం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉంటూ పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచించారు. బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలో అమర్చిన పరికరాలు, రోగులకు అందించే సేవలు తదితర వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లిరాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులి మాట్లాడుతూ, మంథని ప్రాంతంలో డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేసి ఏర్పాటుచేసిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం, సీఎంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డయాలసిస్ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇక్కడ పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండేలా వైద్యులు సంబంధిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని మంత్రి ఆదేశించారు. డయాలసిస్ కోసం ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా మంథనిలోనే అందుబాటులోకి రావడం చాలా సంతోషకరమని, అదేవిధంగా మహాదేవపూర్ ఆసుపత్రిలో కూడా ఐదు పడకల డయాలసిస్ కేంద్రం రోగులకు సేవలు అందిస్తుందని మంత్రి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణలో సింగిల్ యూసెజ్ ఫిల్టర్ ద్వారా రోగులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నామని అన్నారు. డయాలసిస్ సేవలు అందుకుంటున్న రోగుల సంఖ్య ఆధారంగా అవసరమైన పరికరాల స్టాక్ ముందస్తుగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. గుంజపడుగు గ్రామంలో వైరల్ జ్వరాల కేసులు అధికంగా ఉన్నాయని మంత్రి తెలుసుకున్నారు. గుంజపడుగు గ్రామంలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఇంటింటికి సర్వే చేపట్టి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని మంత్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. లిఎంపి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూలి మంథని ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు కావడం చాలా సంతోషకరమని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో తన వంతు సంపూర్ణ సహకారం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు లందరికీ ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి



**ఎల్లారెడ్డిపేట జర్నలిస్టుల డిమాండ్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట/ అక్షరం న్యూస్/ ఆగస్టు: 21**

ఈ నెల 25 న వేములవాడ లో జరిగే ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి. ఐజేయు జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్.జగిత్యాల జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ చేస్తున్న ఆందోళనకు రాజన్న సిరిసిల్ల జిల్లా యూనియన్ తరపున ఎల్లారెడ్డిపేట మండల జర్నలిస్టులు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఐజేయు జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 25 న వేములవాడలోని ఎస్ ఆర్ ఆర్ గ్రాండ్ హోటల్లో ఉదయం 10 గంటలకు జరిగే ఆత్మీయ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ , ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు. ఆత్మీయ సమావేశానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జర్నలిస్టు మిత్రులందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎల్లారెడ్డిపేట జర్నలిస్టుల సమావేశానికి ఐజేయు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ బుధవారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఎండి మజీద్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టు లతో పాటు ఎల్లారెడ్డిపేట జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాలని జిల్లా అధ్యక్షులు సంతోష్ ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహేష్ , ఎల్లారెడ్డిపేట జర్నలిస్టులు బండారి బాల్ రెడ్డి, దుంపేటి గౌరీ శంకర్ , కోండ్లేపు జగదీష్, కందుకూరి రవీందర్ ,కట్టెల బాబు , షరీఫ్, శ్యామంతుల అనిల్ కుమార్, చేట్కూరి కృష్ణమూర్తి గౌడ్, చింతకింది శ్రీనివాస్ గౌడ్, శ్రీ రామోజీ ప్రవీణ్ , బీ పేట మనోజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వచర్ల హైస్కూల్లో కిచెన్ గార్డెన్ తో పౌష్టిక ఆహారం

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 21 అక్షరం న్యూస్:**



విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని వారి శారీరక ఎదుగుదలకు, రక్తహీనత తగ్గించడానికి తోడ్పడాలని జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం పాఠశాల ప్రధానోపాధ్యాయుల ప్రోత్సాహంతో జడ్పీహెచ్ఎస్ కల్వచర్ల పాఠశాలలో గైడ్ టీచర్ గసిగంటి దేవేందర్ కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడమైనది. .విద్యార్థులను కిచెన్ గార్డెన్ టీం ఏర్పాటు చేసి వివిధ కూరగాయల విత్తనాలను సేకరించి పాఠశాలలో వారికి తీరిక సమయంలో గైడెన్స్ ఇస్తూ మధ్యాహ్న భోజనంలో దానిలో సేంద్రియ పద్ధతిలో పండే పాలకూర తోటకూర కరివేపాకు సొరకాయ కాకర బెండ కూరగాయలను వినియోగించడం జరుగుతోంది దీనికి దీనికి ప్రధానోపాధ్యాయులు శ్రీ టి శోభన్ రావు ఉపాధ్యాయులు సహకరించడం జరుగుతోంది.





# హత్యాచార ఘటనకు నిరసనగా శ్రీవాణి విద్యార్థుల నివాళి

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగష్టు 21, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీవాణి జూనియర్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు కలకత్తాలో వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటనకు నిరసనగా,మృతురాలి ఆత్మ కు శాంతి చేకూరాలనిరెండు నిముషాలు మౌనం పాటించారు. విద్యార్థులు క్యాండిల్స్ వెలిగించి, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ ఈ దుర్ఘటనకు పాల్పడిన వ్యక్తిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళపై జరిగే హింసను సంఘటితంగా వ్యతిరేకించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ , కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక, విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 22న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై చర్చా కార్యక్రమం ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -21 అక్షరం న్యూస్‌బీ**




ఆగస్టు 22న సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై చర్చా కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.
రాష్ట్ర అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై జిల్లాలోని రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు ( రిటైర్డ్– సర్వీస్) లతో చర్చా కార్యక్రమాన్ని ఆగస్టు 22న సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నామని, ఈ చర్చా కార్యక్రమంలో వచ్చిన సూచనలు, సలహాలు రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నివేదించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని మేధావులు, నిపుణులు ఆగస్టు 22న సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై నిర్వహించే చర్చ కార్యక్రమంలో పాల్గొని తమ విలువైన సూచనలు సలహాలు అందజేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలి

### ఎ.పి.ఎ. జీ.ఎం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 21 అక్షరం న్యూస్:**
ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు.అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు అధికారులు,ఉద్యోగులు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ఉద్యోగులు కలిసి సుమారు 100 మొక్కలను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఎన్నో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టి, ఉద్యోగులచేత లక్షలాది మొక్కలను నాటించడం, వాటిని సంరక్షించడం జరుగుతుందని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా సుమారుగా 18 వేలకు పైగా మొక్కలను స్వయంగా నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ పురస్కారం అందుకున్న సింగరేణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ మార్గదర్శకత్వంలో సింగరేణి వ్యాప్తంగా మొక్కలను నాటించి వనాలను సైతం పెంచుతున్నట్టు తెలిపారు. అంతేకాకుండా చెట్లను పెంచడం వలన కలిగే లాభాలను తెలియజేస్తూ, అవగాహన కల్పిస్తూ పరిసర గ్రామాల ప్రజలకు మొక్కలను పంపిణీ చేయించి, నాటించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ వీలయినన్ని మొక్కలు నాటుతూ, మన బంధుమిత్రులతో కూడా మొక్కలు నాటిస్తూ, పర్యవనాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటు జి.ఎం బి.సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ప్రాజెక్ట్ అధికారి కె.నాగేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం, ఎస్వోఎం కె.జనార్ధన్, ఎంవిటిసి మేనేజర్ మల్లన్న తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## లిసైబర్ నేరాల కోసం పాత మొబైల్ ఫోన్లను అక్రమంగా కొనుగోలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో

### పని చేయని సుమారు 4000 మొబైల్ ఫోన్లు, మూడు బైకులను స్వాధీనం.

**జ్యోతి నగర్ ఆగస్టు 21 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

సైబర్ నేరాల్లో వినియోగించేందుకు పని చేయని పాత మొబైల్ ఫోన్లను అక్రమంగా కొనుగోలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సైబర్ సెక్యూరిటీ బ్యూరో రామగుండం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది అని రామగుండం పోలీస్ కమీషనరేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి ఒక ప్రకటన లో తెలిపారు.తేది 21.08.2024 న గోదావరిఖని మేడిపల్లి ఎన్టిపిసి ఏరియాలో బీహార్ కు చెందిన కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తు సైబర్ నేరాల కోసం పాత మొబైల్ ఫోన్లను తక్కువ ధరకు ప్రజల నుంచి కొనుగోలు చేసి ప్లాస్టిక్ వస్తువులు లేదా డబ్బును ఇచ్చి కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు అని రామగుండం సీసీపీఎస్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బందికి సమాచారం అందగా సీసీపీఎస్ ఎస్ హెచ్ వో కృష్ణ మూర్తి , సిబ్బంది తో సంఘటనా స్థలానికి చేరుకుని అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారు తమ పేర్లు 1.మహ్మద్ షమీమ్ 2.అబ్దుల్ సలాం 3.మహ్మద్ ఇఫ్తికార్ గా తెలిపారు. .వీరంతా బీహార్ లోని హతియా దియారా నివాసితులు. వారి వద్ద నుం సుమారు 4 వేల పాత మొబైల్ ఫోన్లు ఉన్న మూడు గోనె సంచులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.రామగుండం, దాని చుట్టుపక్కల జిల్లాలోని ప్రాంతం నుండి నెల రోజులలో బిహార్ కు తరలించాలనే ఉద్దేశంతో నిందితులు ప్రజల నుంచి తక్కువ ధరకు పాత మొబైల్ ఫోన్లను కొనుగోలు చేస్తున్నారని, అట్టి మొబైల్స్ ను తమ గ్రామంలో నివసిస్తున్న తమ సహచరుడికి అప్పగిస్తారని విచారణలో వెల్లడైనది .అసోసియేట్ ద్వారా జార?ండ్ రాష్ట్రంలోని జమ్తారా, దియోఘర్ తదితర ప్రాంతాలకు చెందిన సైబర్ మోసగాళ్లకు ఈ మొబైల్ ఫోన్లు సరఫరా అవుతాయి.సైబర్ మోసగాళ్లకు విక్రయించే ముందు వారి సహచరుడు అక్తర్ ఇట్టి మొబైల్ ఫోన్ల యొక్క సాఫ్ట్వేర్, మదర్ బోర్డు మరియు ఇతర భాగాలను రిపేర్ చేసి సైబర్ నేరగాళ్లకు ఇచ్చేవాడు. ఈ సైబర్ మోసగాళ్లు రిపేర్ చేసిన ఫోన్లను ఉపయోగించి సైబర్ మోసాలకు పాల్పడి మోసపూరితంగా సంపాదించిన డబ్బును అక్తర్ మరియు వారు పంచుకుంటారు. రామగుండం టీజీసీఎస్బీలోని సీసీపీఎస్లో %జతీ.చీశీ.30/2024, ూవషి. 318(4), 319(2), 61(2) దీచీూ, ూవషి. 106 దీచీూ% యాక్ట్, %ూవషి. 66 (ణ) ×ు ఖఆ%-2008 ల కింద కేసు నమోదు చేశారు.?? ప్రజలు తమ పాత మొబైల్ ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు అమ్మవద్దని, ఇవ్వొద్దని ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి సూచించారు. పాత ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయిస్తే వాటిని సైబర్ మోసాలకు ఉపయోగించే అవకాశం ఉందని, డివైజ్ ఐడెంటిటీ కారణంగా అమ్మకందారులు కూడా నేరాలకు పాల్పడే అవకాశం ఉందని అనుమానిస్తున్నారు. అందువల్ల ప్రజలు తమ పాత ఫోన్లను విక్రయించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ అమ్మినచో అమ్మకందారులు కూడా నేరస్తులుగా పరిగణించబడుతారు.లినిందితుల వివరాలు:లి? ఏ1. మహమ్మద్ షమీమ్ %ం/శీ% జలాలుద్దీన్ , వయస్సు 30 సంవత్సరాలు, ముస్లిం, చిన్న వ్యాపారం, ఛతియా గ్రామ నివాసి, భోగకారియాత్ పోస్ట్, పూర్ణియా (ఎం), భోగభట్గామా జిల్లా, బీహార్ రాష్ట్రం.? ఏ2. అబ్దుల్ సలాం %ం/శీ% మంజుర్ అల్లం, వయస్సు 28 సంవత్సరాలు, ముస్లిం, హతియాడియారా గ్రామ నివాసి, రౌతారా పోస్ట్, కోరా (ఎం), బీహార్ రాష్ట్రం, కతిహార్ జిల్లా.? ఏ3. మొహమ్మద్ ఇఫ్తికార్ %ం/శీ% వజీద్ , వయస్సు 32 సంవత్సరాలు, ముస్లిం, హతియాదియారా గ్రామ నివాసి, రౌతారా పోస్ట్, కోరా (ఎం), బీహార్ రాష్ట్రం, కతిహార్ జిల్లా? ఏ4. అఖ్తర్ అలీ %ం/శీ% షాజహాన్, వయస్సు 37 సంవత్సరాలు, ముస్లిం, సెకండ్ హ్యాండ్ ఫోన్ల కొనుగోలు దుకాణం, హత్యదియారా గ్రామ నివాసి, పోలీస్ స్టేషన్. రౌతారా, ఖతిహార్ జిల్లా.

# వైరాలో 135 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ రఘురాంరెడ్డి..



## రూ.40లక్షల మేరకు లబ్ధి...

**ఖమ్మం/వైరా ఆగస్టు 21 (అక్షరంన్యూస్)**
వైరా: అనారోగ్య సమస్యలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వైరా నియోజకవర్గంలో 35 మందికి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి బుధవారం పంపిణీ చేశారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ తో కలిసి ఆయన క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. తద్వారా మొత్తం రూ.40 లక్షల మేరకు పేదలకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. తనవంతుగా వైరా నియోజకవర్గానికి తప్పక సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు కాంగ్రెస్లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి.. పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.





## కళాతపస్వి యెల్ల పోశెట్టి రాష్ట్ర కన్వీనర్ గా ఎన్నికపై హర్షం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట అక్షరం న్యూస్/ ఆగస్టు :21**
కళాతపస్వి యెల్ల పోశెట్టి రాష్ట్ర కన్వీనర్ గా ఎన్నికవ్వడం పట్ల ఎల్లారెడ్డిపేట మండల సాంస్కృతిక కళా సమితి కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎల్లమ్మ తల్లి దేవాలయ లో జిల్లా సంస్కృతిక ప్రతినిధి కార్యవర్గ సభ్యులు వీర్నపల్లి కిషన్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల బాల్ రెడ్డి,వంగ నరసింహ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు జంగ రాంరెడ్డి, లు హాజరయ్యారు. జిల్లా ప్రతినిధి వీర్నపల్లి కిషన్ గౌడ్ మాట్లాడుతూ కళా సమితి వ్యవస్థాపన అధ్యక్షులు కళాకారుల ఆశాజ్యోతి సేవ రత్న అవార్డు గ్రహీత కళాతపస్వి వేములవాడ కళావతి ముద్దుబిడ్డ యెల్ల పోశెట్టి ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ గా ఎన్నికైన సందర్భంగా మండల కళాకారుల హర్షం తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎల్లారెడ్డిపేట మండల కళాకారుల పక్షాన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాసరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి (టి యు ఎఫ్) టీవీ ఛానల్ ప్రతినిధి వెంగళ భాస్కరు రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు కళాభివందనములు తెలియజేశారు. మండల అధ్యక్షులు వంగ నరసింహ రెడ్డి మాట్లాడుతూ సమావేశానికి వచ్చిన అందరు కళాకారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో అంకేం వెంకటేష్, గుంటి ఆగం, సోమారపు రమేష్, సోమారపు అంజయ్య,గొల్లపెల్లి సత్తిరెడ్డి, సకినాల నరసయ్య, బట్టు దేవయ్య, మడతన్నపేట శ్రీనివాస్, కదిరె రామచంద్రయ్య, లక్ష్మారెడ్డి,బట్టు బాలమల్లు, గుర్రపు మల్లేశం, రామిండ్ల పిలుపు, కదిరె చంద్రయ్య, మల్లారెడ్డి,, ఉల్లి బాలయ్య, సిహెచ్ నాగరాజు, బిక్షపతి, లక్ష్మీనారాయణ, బాల్ రెడ్డీ,తదితర కళాకారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థకు కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలి


### కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్నం భోజన కార్మికుల నిరసన

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 21 అక్షరం న్యూస్**



అక్టోబర్ 14 2024 ప్రభుత్వానికి డెడ్ లైన్ విధిస్తామని రాష్ట్ర మధ్యాహ్న భోజన కార్మికులు హెచ్చరించారు కార్మికులకు10000 రూపాయల వేతనం చెల్లించకుంటే నిరవధిక సమ్మె తప్పదని అన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన పదివేల రూపాయల గౌరవ వేతనం దసరా పండగ వరకు అమలుపరచకుంటే అక్టోబర్ 14 2024 సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభం రోజు నుండే రాష్ట్రవ్యాప్త మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె చేపడతామని దసరా లోపు అనగా అక్టోబర్ 10 2024 వరకు హరే రామ హరే కృష్ణ స్వచ్ఛంద సంస్థకు కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు ఎన్నికల ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు హామీ ఇచ్చిన పదివేల రూపాయలను అమలుపరుస్తూ జీవో విడుదల చేయాలని లేని ఎడల అక్టోబర్ 14 2024 సోమవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయుటకు నిర్ణయించుకున్నాం అని అన్నారు మధ్యాహ్న భోజన కార్మిక సమస్యలైన పదివేల గౌరవ వేతనం కోడిగుడ్లు సరఫరా వంట పాత్రలు ప్రభుత్వమే ఇవ్వాలని కోరారు ప్రతి విద్యార్థికి 25 రూపాయిలు తరగతులకు సంబంధం లేకుండా ఇవ్వాలనే అంశంపై మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము అని గత 23 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం వచ్చినా కార్మికులకు జీతభత్యాలు మెస్ బిల్లులకు సంబంధించి చార్జీలు సరిపోవడం లేదని మధ్యాహ్న భోజనాన్ని ఒక సిస్టంలోకి తీసుకొస్తాం అని చెప్పి ప్రభుత్వం లోకి రాగానే మధ్యాహ్న భోజన కార్మికులను వ్యవస్థను పూర్తిగా మర్చిపోయారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం 7.5 ధరలకు అనుగుణంగా పెంచుతాం అని తెలిపిన ప్రభుత్వాలు వాటిని పూర్తిగా మర్చిపోయాయని కరోనా సమయం నుండి ధరలు ఆకాశాన్ని అంటి పోతున్నాయని కరోనా టైం నుండి ఇప్పటివరకు ఒక రూపాయి పెంచిన పాపాన పోలేదని అన్నారు నేడూ కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం అని దసరా సెలవుల లోపు అక్టోబర్ 10 2024 లోపు ప్రభుత్వం ఇస్తానన్న 10000 రూపాయలను కార్మికులకు జీవో రూపకంగా ప్రకటించని పరిస్థితుల్లో సెలవుల అనంతరం అక్టోబర్ 14 2024 సోమవారం నుండి రాష్ట్రవ్యాప్త మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెకు నిర్ణయించుకున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండారి వసంత ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓదెల రమేష్ మండల అధ్యక్షులు కలువల పద్మ ప్రధాన కార్యదర్శి మేకల యశోద జూలపల్లి అధ్యక్షురాలు పాతకుల కళావతి ధర్మారం మండల అధ్యక్షురాలు దయ్యాల ఎల్లమ్మ ప్రధాన కార్యదర్శి అనిత ఎలిగేడు మండల అధ్యక్షురాలు రాజేశ్వరి ప్రధాన కార్యదర్శి రేణుక సుల్తానాబాద్ మండల అధ్యక్షురాలు లావణ్య ప్రధాన కార్యదర్శి రత్నమాల ఓదెల మండల అధ్యక్షురాలు బండారి వసంత ప్రధాన కార్యదర్శి ఎండి సలేహా కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షురాలు జక్కుల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారుద.

## నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 21 అక్షరం న్యూస్**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోనీ 700 సంవత్సరాలు పురాతన శ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో భూసాల కమల సత్యనారాయణ స్వామి మరియు వారి కుమారుడు శ్రీనివాస్ నాయుడు రమ్య సహకారంతో నవగ్రహ మండపనిర్మాణం విగ్రహాల దాత సహకారంతో శ్రీ సంతాన వేణుగోపాలస్వామి అర్చకులు కంజెర్ల సాగర్ ఆధ్వర్యంలో 21 ఆగస్టు 2024 రోజు నుండి సాయంత్రం 5.00 గంటలకు నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన పూజ కార్యక్రమాలు మొదలవుతున్నాయి 22 ఆగస్టు 2024 రోజున ఉదయం 8.00 గంటలకు నూతన నవగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరుగుతుంది. కావున ఈ యొక్క కార్యక్రమానికి కల్వచర్ల గ్రామ ప్రజలందరూ పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 12.30 నిమిషాలకు స్వీకరించి ఆ దేవ దేవుని కృపకు పాత్రులు కాగలరనీ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి కోరారు.

## మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 21 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తల్లి కీర్తిశేషులు తీగల మల్లక్క ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మల్లక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, శ్రీధర్ బాబు అభిమానులు, సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన రైతులందరికి వంద శాతం రుణమాఫీ చేయాలి...

### శ్రీనివాసరావు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు...




**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు21/అక్షరం న్యూస్...**
రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతి రైతుకు వంద శాతం రుణమాఫీ చేయాలనీ మహబూబాబాద్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీనివాసరావు, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి విమల్ కుమార్ జైన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా,గార్ల మండల కేంద్రములో మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రైతులందరికీ 2లక్షల రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్రంలో మొత్తం సుమారుగా 58.33 లక్షల మంది రైతులు ఉంటే,అందులో 22 లక్షల మంది రైతులకు మాత్రమే రైతు ఋణమాఫీ చేశారని,మిగిలిన 36 లక్షల మంది రైతులకు రైతు ఋణమాఫీ ఎగనామం పెట్టారని అన్నారు. రుణమాఫి చేసిన 22 లక్షల మంది రైతులకు కూడా వడ్డీ కట్టకుండా,రైతులతోనే కట్టించారని విమర్శించారు. ఇంకా కొందరు రైతులకు బ్యాంకర్లు వడ్డీ కట్టితేనే రైతు ఋణమాఫీ వర్తిస్తుంది అని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే లకు రుణమాఫీ చేసిన కాంగ్రెస్ పార్టీ,రైతులకు మాత్రం తెల్ల రేషన్ కార్డు నిబంధనల పేరుతో రైతు ఋణమాఫీ చేయటం లేదని విమర్శించారు. ఎమ్మెల్యే లకు లేని నిబంధనలు దేశాని అన్నం పెట్టే రైతులకు ఎందుకని ప్రశ్నించారు.రాష్ట్రంలో 60 శాతం మంది రైతులకు రుణమాఫీ కాక, రైతు బరోసా లేక,రైతులు అప్పుల కోసం వడ్డీ వ్యాపారుల చుట్టు తీరుగుతు,అప్పుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రైతు రుణమాఫీ కాని రైతులకు రుణమాఫీ చేసి ,వెంటనే రైతు బరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ గార్ల మండల అధ్యక్షులు జంపాల శ్రీను,మండల కార్యదర్శి దేవా, రాంబాబు,వెంకన్న వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 21 అక్షరం న్యూస్**
బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదిన సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని స్ఫూర్తి వికలాంగుల పాఠశాలలో బీజేపీ నాయకులు మరియూ అభిమానులు అందరూ కలిసి సురేష్ రెడ్డి జన్మదిన సందర్భంగా పిల్లలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ సురేష్ రెడ్డి నిరంతరం నియోజకవర్గ ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్నారని నిరంతరం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ ఈప్రాంత వనరులు వేరే ప్రాంతాల వారు దోచుకోకుండా అడ్డుకుంటున్నారని వివిధ దేశాలలో ఎన్నో ఉన్నత అవకాశాలు ఉన్నపటికీ ఈప్రాంత ప్రజలపై ఉన్న ప్రేమతో ఇక్కడే ఉంటూ స్థానిక సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్నారని తెలిపారు సురేష్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుని భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని తెలిపారు ఈకార్యక్రమంలో బొడ్డుపల్లి కుమార్ కాల్వల శ్రీనివాస్ రెడ్డి ఉమేష్ రేండ్ల వేణు తీగల అశోక్ భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ రజినీకర్ సతీష్ మహేష్ సుమన్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలోని రైతులను నట్టేటా ముంచుతున్నా కాంగ్రెస్ పార్టీ

### రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

### రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్




**జ్యోతి నగర్ ఆగస్టు 21 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రైతులకు 2 లక్షల రుణమాఫి చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయకుండా వారిని నట్టేటా ముంచిందని రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలనిబీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు.బుధవారం గోదావరిఖని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని, ఇప్పుడు 40 శాతం మాత్రమే రుణమాఫీ చేసి రైతుల గుండెల్లో గునపాలు దింపిందని అన్నారు. ఓడ దాటే వరకు ఓడ మల్లన్న... ఓడ దాటినా తర్వాత బోడ మల్లన్న అన్న చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాల్సిన సందర్భం వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపు మేరకు తెలంగాణ వ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాలలో రేపు ధర్నాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రజలు నాయకత్వాన్ని నిలదీయాలని రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. ఈ విలేఖరుల సమావేశం లో మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ కార్పోరేటర్ కల్వచర్ల కృష్ణ వేణీ గాధం విజయ నాయకులు నారాయణదాసు మారుతి అచ్చే వేణు చల్లగురుగుల మెగిళి బోడ్డుపల్లి శ్రీనివాస్ నూతి తిరుపతి తోకల రమేష్ కర్రి ఓదేలు సట్టు శ్రీనివాస్ కిరణ్ జీ గుంపుల లక్ష్మి రమాదేవి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై కార్మికుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోని అధికారులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 21 అక్షరం న్యూస్:**
సింగరేణి కోల్ కారిడార్ రోడ్డుపై కార్మికుల ప్రాణాలు పోతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని బిజెపి రామగిరి మండల శాఖ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ ఆరోపించారు.రామగిరి మండలం సెంటనరీ కాలనీ లో బిజెపి రామగిరి మండల అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ సెంటనరి కాలనీ నుండి పోతన కాలనీ గోదావరిఖనికి వెళ్లే కోల్ కారిడార్ వేసి గత ఎనిమిది సంవత్సరాలు అవుతుంది ఇప్పుడు రోడ్ అంతా చెడిపోయి గుంతలుగా మారి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి సింగరేణి కార్మిక కుటుంబాలు చనిపోతున్నారు అయినా కూడా సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడం లేదు అన్నారు రోజుకు రెండు టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని అధికారులు ఆదేశిస్తున్నారు కానీ కార్మికుల సంక్షేమం కోసం కార్మికులు వెళ్లే రహదారి ఇంత అధ్వానంగా ఉన్నా కూడా పట్టించుకోకపోవడం బాధాకరం కార్మిక యూనియన్లు కూడా ఈ రోడ్డు గురించి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. సింగరేణి కార్మిక కుటుంబాలు గోదావరిఖనికి వెళ్లాలన్న మరియు డ్యూటీకి వెళ్లాలన్న ఈ యొక్క రోడ్డుపైన వేలాదిమంది కార్మికులు ఫస్ట్ షిఫ్ట్ సెకండ్ షిఫ్ట్ నైట్ షిఫ్ట్ కార్మికులు ప్రజలు వెళ్తూ ఉంటారు మరి సింగరేణి అధికారులు ఈ యొక్క రోడ్డును పట్టించుకోకపోవడం బాధాకరం ఆర్టిసి బస్సులు కూడా ఈ రోడ్డుపైన వస్తూ ఉంటాయి జెఎన్టియు కాలేజీ విద్యార్థులు రావాలన్న అనేక ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా సింగరేణి అధికారులు సెంటనరీ కాలనీ నుండి గోదావరిఖని వరకు కోల్ కారిడార్ రోడ్డును డబల్ రోడ్డు గా నూతనంగా చేసి సెంటర్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని బిజెపి పార్టీ తరపున డిమాండ్ చేస్తూ ఉన్నాం లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, కందుల రమేష్, కందుల మహేష్, రంజిత్, జానీ మైదా మహేష్, రాజబాబు సంజవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే పోలీసుల లక్ష్యం




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 21 అక్షరం న్యూస్:**
మహిళల రక్షణ పోలీసుల లక్ష్యమని షీ టీం సభ్యులు పేర్కొన్నారు. రామగుండం అడ్మిన్ డిసిపి టి. రాజు సార్ ఆదేశాల మేరకు రామగిరి లోని కేజీబీవీ స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు బుధవారం నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది , సురేష్ తో పాటు విద్యార్థులు మరియు స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్ కు మద్దతుగా మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన




**జ్యోతి నగర్ ఆగస్టు 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని చౌరస్తా జాతీయ మాల మహానాడు సంఘం రామగుండం పట్టణ అధ్యక్షులు మాలెం మధు, టౌన్ అధ్యక్షులు పిట్టల వెంకటి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ ఏర్పాటును నిరసిస్తూ బుధవారం చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు మాలెం మధు మాట్లాడుతూ ఎస్సీలను ఏ బి సి డి లు గా వర్గీకరించి ఆరోజు బ్రిటిష్ వారు మనల్ని విభజించి పాలించినట్టుగా ఇక్కడ దళితులను కూడా విభజించి రాజాధికారం దక్కకుండా రాజ్యాంగాన్ని కూడా లెక్కచేయకుండా రాజ్యాంగాన్ని మారుస్తూ అధికారాన్ని ఉపయోగించి న్యాయమూర్తులను కూడా ఒత్తిడికి గురిచేసి ఎస్సీ ఏబిసిడి కి సంబంధించిన బిల్లు పార్లమెంటులో కూడా అంగీకారం లేకుండానే తీర్పు చెప్పించడం అనేది ఎస్సీలను బలహీనపరచడమే అన్నారు.ముఖ్య సలహాదారులు ఎరుకలలక్ష్మణరావు మాట్లాడుతూఎస్సీ వర్గీకరణను అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని అన్నారు సామాజిక న్యాయానికి రాజ్యాంగానికి విరుద్ధమన్నారు.మరియు సామాజిక మహిళ కార్యకర్త భబిత గారు మాట్లాడుతూ మాల సామాజిక వర్గానికి అండగా ప్రతి దళిత నాయక్ నాయకురాలు నాయకులు వచ్చి అండగా నిలవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు పిట్టల వెంకటేష్ ,మాలెం మధు,ప్రధాన కార్యదర్శి నంది నాగేశ్వరరావు, ఎరుకల లింగమూర్తి నూకల ముండయ్య దాసరి రామస్వామి దాసరి రమేష్ దాసరి కృష్ణయ్య వీగుట్ల మల్లయ్య మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి ఎరుకల రాజ్ కిషోర్ దీపక్ సుధీర్ మరియు ఎరుకల నాగరాజు. బహుజన పార్టీ ముఖ్య కార్యకర్తలు పేరుతో కలిసి పాల్గొనడం విశేషం.

## షరతులు లేకుండా రుణాలు మాఫి చేయాలి...

### కందునూరి శ్రీనివాస్ సిపిఎం మండల కార్యదర్శి...




**మహబూబాబాద్/గార్ల /ఆగష్టు21/అక్షరం న్యూస్...**
కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ఇచ్చిన మాట ప్రకారం రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలనీ సిపిఎం గార్ల మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులకు ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలనీ డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్న రైతులకు వడ్డీతో కలిపి రుణభారం పెరిగిందని అన్నారు. బ్యాంకుల్లో కొత్త రుణాలు మంజూరు చేయకపోవడం తో రైతులు ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద అప్పులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కొత్త రుణాలు ఇచ్చే విధంగా బ్యాంకు అధికారులకు ఆదేశించాలని అన్నారు. అనంతరం తహశీల్దార్ రవీందర్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## షేక్ మీరా సంస్మరణ సభ నిర్వహించిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు.



**జ్యోతి నగర్ ఆగస్టు 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఘట్ కేసర్ మండలం, కొర్రెముల సుప్రభాత్ టౌన్ షిప్ కమ్యూనిటీ హాల్ నందు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ నాయకులు షేక్ మీరా గారి మరణం పురస్కరించుకొని బుధవారం సంస్మరణ సభ ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులు మొదట షేక్ మీరా చిత్ర పటానికి పూల మాలలు వేసి మౌనం పాటించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య ,ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ షేక్ మీరా సింగరేణిలో పని చేసినప్పుడు మోటార్ వెహికల్ డ్రైవర్లకు 24 గంటల పని విధానానికి వ్యతిరేకంగా పోరాడి 8 గంటల పని విధానం అమలు పరచిన వ్యక్తి అని, పని దిగి పోయిన తరువాత కూడా సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్, వైద్య సదుపాయాల కొరకు ఎనలేని కృషి చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా బ్రెయిన్ క్యాన్సర్ తో మరణించడం సమాజానికి తీరని లోటు అని తెలిపారు.సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ నాయకులు షేక్ మీరా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి గీస కనకయ్య, ఎస్.లక్ష్మీ నారాయణ,ఎం.రాజ నర్సు, రఫిక్, ప్రతాప్ సింగ్, మీరా ప్రసాద్, ట్.శ్రీనివాస్, చుక్కల నర్సయ్య, వై.సత్యనారాయణ, సరిజిత్ సింగ్, రామ రాజు,విట్టల్, లక్ష్మ రెడ్డి,వెంకట్ రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్

**కార్మికుల లాభాల వాటా విషయంపై సీఎం తో మాట్లాడి వచ్చే నెలలో వచ్చేలా చేస్తాం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**






**జ్యోతి నగర్ ఆగస్టు 21 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

మేడిపల్లి ఓసిపి వద్ద సింగరేణి సంస్థ బుధవారం ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు. సింగరేణి సిఎండి బలరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ లిలింగాపూర్ మేడిపల్లి ఓసిపి ఫోర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులైన వారికి ఉద్యోగాలు కల్పించాలి వారి యొక్క సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కారం చేయాలి అన్నారు లిలింగాపూర్ గ్రామస్తులు డంపింగ్ యార్డ్ అతి సమీపంలో ఉండడం వలన వర్షానికి డంపింగ్ యార్డ్ నుండి వచ్చిన వరద నీళ్లు ఇంట్లోకి చేరే దుర్వాసన వెదజల్లుతూ గోడలు తడిసి ఇల్లు గోడలు కూలిపోవచ్చు అని మరియు ప్రాణహాని కూడా జరిగే సందర్భం ఉంది కాబట్టి పూర్తిస్థాయిలో లింగాపూర్ నివాసతులకు అండగా ఉంటానని అన్నారు. పర్యావరణ పరరక్షణలో బాగంగా ప్రతి ఒక్కరూ కచ్చితంగా మొక్కలు నాటాలని స్వయంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం 80 వేల పైగా మొక్కలు నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ గా అవార్డ్ పొందిన విషయం గుర్తు చేశారు. అలాగే కార్మికుల లాభాల వాట విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి వచ్చే నెలలో వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు , మరియు హైడ్రో పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం కృషి చేయాలని కోరగా సీఎం డి సానుకూలంగా స్పందించారు. సింగరేణి సంస్థ సీఎండి బలరామును ఎమ్మెల్యే సత్కరించారులిఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు కార్మికులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారులి

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నాగర్ కర్నూల్ జిల్లా/ తెలకపల్లి /ఆగష్టు 21( అక్షరం న్యూస్)**

తెల్కపల్లి మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో 1987-88 విద్యాసంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు గురువారం తెలకపల్లి మండల పరిధిలోని రాకుండ సమీపంలో గల ఓ ఫంక్షన్ హాల్ లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులందరూ వారి చిన్ననాటి జ్ఞాపకాలను యాది చేసుకున్నారు. దాదాపుగా 46 మంది ఆ విద్యాసంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి విద్యార్థులు ఒక్కచోట చేరటం ఎంతో ఆనందించారు.గత 30 సంవత్సరాల క్రితం విద్యాసంవత్సరం పూర్తిచేసుకుని ఎవరి దారిన వారు వెళ్లిపోయిన స్నేహితులు స్నేహితులు ఒక్క చోట చేరి ఎంతో ఆనందంలో మునిగితేలారు. వారి జ్ఞాపకాలను,శిల్పి చేష్టలను,పాఠశాలలో ఉపాధ్యాయుల తీరును విజ్ఞప్తికి తెచ్చుకునారు. అదేవిధంగా వారి పిల్లల భవిష్యత్తు కుటుంబ సభ్యుల క్షేమ సమాచారాన్ని ఈ సందర్భంగా చర్చించుకున్నారు. భవిష్యత్తులో స్నేహితులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తిన తలో చేయి వేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని, తమకు చదువులు చెప్పిన గురువులను జ్ఞప్తికి తెచ్చుకోవాలని అనుకున్నారు. అనంతరం అందరు కలిసి భోజనాలు చేసుకుని కార్యక్రమాన్ని ముగించుకున్నారు. కార్యక్రమంలో 1987- 88 విద్యా సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ సభ్యులు కలుసుకున్నారు

# విప్లవకారుల త్యాగాలు వెల కట్టలేనివి...

**పీడిత ప్రజల జీవితాలతో మమేకమైనా వ్యక్తి రంగన్న..**

**పోడు భూముల సాధన, తునికాకు రేట్ల, వ్యవసాయ కూలీ పెరుగుదలతో రంగన్న రాజీలేని పోరాటాలు చేశారు...**

**ఏజెన్సీ ప్రజల తలలో నాలుకలా మెలిగిన రంగన్న...న్యూడెమోక్రసీ నేతలు ఆవునూరి మధు, గౌని ఐలయ్య...**







**మహబూబాబాద్ /బయ్యారం/ఆగష్టు 21/అక్షరం న్యూస్...**

ఆదివాసి గిరిజన పీడిత, తాడిత ప్రజల విముక్తి కోసం విరామమెరగకుండా పోరాడిన యోధుడు కామ్రేడ్ చేపూరి రంగన్న అని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, గౌని ఐలయ్యలు పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండలం, కారుకొండలో చేపూరి రంగన్న స్మారకార్థం నిర్మించిన స్థూపాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో వారు ప్రసంగిస్తూ, నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుండి నేటి గోదావరిలోయ ప్రతిఘటనా పోరాటాల వరకు పీడిత ప్రజలకు విముక్తి కోసం కమ్యూనిస్టు విప్లవకారులు వెల కట్టలేని త్యాగాలు చేశారని, కమ్యూనిస్టు వుద్యమమంటేనే త్యాగాలకు మారుపేరని కొనియాడారు. ఎమర్జెన్సీ కాలం నుండి నాలుగున్నర దశాబ్దాల పాటు బయ్యారం ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు విప్లవకారులకు రంగన్న వెన్నుదన్నుగా నిలిచాడని, పోడు భూముల సాధన, తునికాకు రేట్ల పెరుగుదల, వ్యవసాయ కూలీ రేట్ల పెరుగుదలతో పాటు ఆదివాసి, గిరిజన ప్రజలపై జరుగుతున్న అణచివేత, దోపిడీలకు వ్యతిరేకంగా రంగన్న రాజీలేని పోరాటాలు నిర్వహించారని,ఆ క్రమంలో అనేక నిర్బంధాలకు, దాడులకు గురయ్యారని, ఏజెన్సీలో ఆదివాసి గిరిజనుల జీవితాల్లో ఎంతో కొంత మార్పు వచ్చిందంటే అది చేపూరి రంగన్నలాంటి వేలాదిమంది విప్లవకారుల నాయకత్వంలో జరిగిన పోరాటాల ఫలితమేనని, పీడిత ప్రజల జీవితాలతో మమేకమై రాజ్యంతో రాజీ లేకుండా పోరాడిన విప్లవకారుల త్యాగాల చరిత్రను ఎవరూ చెరిపి వేయలేరని వారు అన్నారు. కంబాలపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీకి మూడుసార్లు ఉప సర్పంచ్ గా పనిచేసిన చేపూరి రంగన్న ఏజెన్సీ ప్రజల తలలో నాలుకలా మెలిగాడని, దాడులు, నిర్బంధాలు, గృహ దహనాల లాంటి చర్యలు ఎన్ని ఎదురైనా ఆయన విప్లవోద్యమ మార్గం నుంచి వైదొలగలేదని అన్నారు. మతోన్మాదం జడలు విప్పుతూ హిందుత్వ ఫాసిజం వెర్రి తలలు వేస్తున్న స్థితిలో కామ్రేడ్ రంగన్న లాంటి వాళ్లు చూపిన పోరాట మార్గంలో ప్రజలు ముందుకు సాగాలని, అప్పుడే పాసిస్టు శక్తులను ఓడించగలుగుతామని, జండాలతో నిమిత్తం లేకుండా పాలక పార్టీలన్నీ ఆదివాసి గిరిజనులకు అన్యాయం చేస్తున్నాయని, సీతారామ ప్రాజెక్టు నీటి విషయంలో ఆదివాసీలకు తీరని అన్యాయం చేస్తున్నారని, పీడిత ప్రజల విముక్తి కోసం అసమాన త్యాగాలు చేసిన కమ్యూనిస్టు విప్లవ యోధులు చూపిన బాటలో సమసమాజ స్థాపనకై పోరాడడమే చేపూరి రంగన్నకు అర్పించే ఘనమైన నివాళి అని మధు, ఐలయ్యలు పేర్కొన్నారు. ఈ సభలో న్యూడెమోక్రసీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు బండారి ఐలయ్య, జడ సీతారామయ్య, సత్యనారాయణ, ఊకే పద్మ, భానోత్ నరసింహ, మేకపోతుల నాగేశ్వరరావు, పూనెం లింగన్న, పాయం సమ్మయ్య, మాదంశెట్టి నాగేశ్వరరావు, చేపూరి సమ్మక్క తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు రామగిరి బిక్షం, గంగారపు బిక్షపతి, తొగరు కొమరయ్య,బట్టు చైతన్య,బోనగిరి మధు,యడ్ల మల్లయ్య, కుక్కమూడి జనార్ధన్, పూనెం వెంకటేశ్వర్లు, భూక్య రాము, చందనబోయిన ఉపేందర్,బానోత్ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీని అందరికీ వర్తింప చేయాలి.

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం బాల నరసింహ.**




**నాగర్ కర్నూల్ ఆగష్టు 21(అక్షరం న్యూస్)**

ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికి రుణమాఫీ వర్తింపజేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం బాలనర్సిహ డిమాడ్ చేశారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం లక్ష్మణ చారి భవన్ లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జీ అధ్యక్షతన జిల్లా నిర్మాణ కౌన్సిల్ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎం బాల నరసింహ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రైతులకు వాపి చేసినటువంటి వ్యవసాయ రుణాలను ఎలాంటి షరతులు లేకుండా రుణం తీసుకున్న ప్రతి రైతుకు కూడా తక్షణమే రుణమాఫీ చేయాలని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా కాలయాపన చేయకుండా వెంటనే రైతుబంధును కూడా విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీలకు వత్తాసు పలుకుతూ ప్రధానమంత్రిగా కాకుండా వారు ఏజెంట్గా వ్యవహరిస్తున్నట్లు కనబడుతుందని దానికి ప్రధాన కారణం హిడెన్ బర్గ్ నివేదికలో పేర్కొన్న సెబీ చైర్మన్ ఆదోని సంస్థలో వేలకోట్ల పెట్టుబడులు పెట్టినట్టు ఆరోపణలు చేస్తే దాని మీద ఎంక్వైరీ వేయాల్సిన బిజెపి గవర్నమెంట్ వేయకపోగా దానిని ఖండిస్తూ సెబీ చైర్మన్ ను వెనకేసుకుని ఆదానిని రక్షించే విధంగా బిజెపి వాళ్లు మాట్లాడడం సిగ్గుచేటని ఈ సందర్భంగా ఆయన పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, ఎస్ ఎన్ డి ఫయాజ్, కే, కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, టీ నరసింహ, పెబ్బేటి విజయుడు, కోళ్ల యేసయ్య,కొమ్ము భరత్, ఆర్ ఇందిరమ్మ, మండల కార్యదర్శులు బి శ్రీనివాసులు, కృష్ణాజి, బండి లక్ష్మీపతి, మారేడు శివశంకర్,ఎండి కుతుబుద్దీన్, పరశురాములు, ఎస్కే కాజా, డాక్టర్ శ్రీనివాసులు, గడ్డం శ్రీనివాసులు, తుమ్మల శివుడు, రవీందర్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు, కే వెంకటమ్మ, , ప్రజా సంఘాల బాధ్యులు బాలమురళి మధు గౌడ్, ప్రేమ్ కుమార్, డి ఆంజనేయులు, మండల సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలలో పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యం సిద్ధి-ఎంపిడిఓ కతాలప్ప

**గౌరారంలో ఇంటింటా పరిశుభ్రత ఆరోగ్యం పై అవగాహన.**



నాగర్ కర్నూల్ ఆగష్టు 21(అక్షరం న్యూస్)

నిత్యం ఆరోగ్యంగా ఉండాలంటే, కుటుంబంలోని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ పరిసరాల శుభ్రత పాటిస్తేనే ఆరోగ్యం సిద్ధిస్తుందని బిజినపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.కతలప్ప అన్నారు. బుధవారం నాడు మండల పరిధిలోని గౌరారం గ్రామంలో కాలానుగుణంగా సోకే వ్యాధులకు నివారణ చర్యలో భాగంగా ప్రతి ఒక్కరు ఆరోగ్యం ఉండుటకు ఇంటింటా సందర్శిస్తూ ఆరోగ్యం పై అవగాహన పెంచారు.ఇటీవల కురుస్తున్న వర్షాలు,తద్వారా వృద్ధి చెందే దోమలు, క్రిమి కీటకాలు,వాటి ద్వారా సోకే విష జ్వరాలను సోకకుండా ఉండుటలో భాగంగా గారారంలో ఇంటింటా పరిసరాలను పరిశీలిస్తూ,ఆరోగ్య అవగాహన కల్పించారు.మురికి కాల్వలను నీటి ట్యాంకులను ఇతర పరిసరాలను క్షుణ్ణంగా పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది తో పరిశీలించారు.త్రాగునీటి పైపులు లీకేజీలు ఉన్నట్లయితే ప్రజలు వెంటనే కార్యదర్శికి తెలియజేయాలని సూచించారు.లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య కార్యకర్తలు అబ్దుల్ సలీం,టి.యాదగిరిలు దోమలు పుట్టకుండా,కుట్టకుండా,లార్వా లు చూపిస్తూ దోమకాటు వ్యాధులపై ప్రత్యేక అవగాహన కల్పించారు.గ్రామంలో ప్రత్యేకంగా జ్వర పీడితుల సర్వే నిర్వహించి,అవసరమైన ఇండ్లలో పైరితం స్ప్రే చేశారు.ప్రతి కుటుంబము దోమతెరలు వాడాలని తెలిపారు.ఆశా కార్యకర్తలు అబేట్,టెమీపాస్ ను నీటి నిల్వ ఉన్న పాత్రలలో వేశారు.పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రతి కుటుంబం త్రాగే నీటిని మరగకాచి, చల్లార్చి,వడపోసి తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు అబ్దుల్ సలీం యాదగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి బి రాధిక ఆశా కార్యకర్తలు ఆసిఫాబేగం,బాలమణి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని వారికి సెప్టెంబర్ లోగా ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతాం... ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ ఆగస్టు 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గంగనగర్ ఎన్టిపిసిలో ఇల్లు కోల్పోయిన వారికి సెప్టెంబర్ మొదటి వారంలో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిన రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జరిగిన సమావేశంలో నిర్వాసితుల తో ఆయన మాట్లాడారు. తమది మాటల ప్రభుత్వం కాదు ఇదిది చేతల ప్రభుతమని అన్నారు.అధైర్య పడకండి ధైర్యంగా ఉండండి ప్రజా పాలనలో ప్రజలకు న్యాయం చేస్తాం.. అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయం లో భాగంగా సిపిఎం పార్టీ వేయించిన ఇండ్లలో కొన్ని ఇండ్లు తీసివేయాల్సి వస్తుందని అందుకు సహకరించాలని సిపిఎం నాయకత్వాన్ని కోరడంతో వారు మంచి మనసుతో ఆలోచించి సహకరించినందుకు పార్టీ నాయకత్వానికి పేదలకు ధన్యవాదాలు తెలిపారు నా మాట మీద గౌరవంతో నమ్మకంతో విశ్వాసంతో మీరు అభివృద్ధి కోసం ఎలా సహకరిస్తారో అదే విధంగా నేను గతంలో ఇచ్చిన హామీ ప్రకారం సెప్టెంబర్ మొదటి వారంలో ఇల్లు కోల్పోయిన వారికి మరొక చోట ఇంటి స్థలాలు ఇస్తామని నేనే స్థలాలను చదివిచ్చేసి లేఅవుట్ లాగా చేసి ఇస్తాము ఇంటి పట్టాలు ఇస్తామని రోడ్డు కరెంటు మంచినీళు మరియు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాము అని హామీ ఇచ్చారు.సిపిఎం పార్టీ పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ కు కలిసి క్యాంప్ ఆఫీస్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి ఏ మహేశ్వరి వినతి పత్రం సమర్పించారు. లిఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారులి

## ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా భారత్ బంద్..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / ఆగస్టు 21 / అక్షరం న్యూస్ :-**
ఎస్సీ, ఎస్టి వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆ సంఘ జాతీయ కన్వీనర్ చెన్నయ్య పిలుపుమేరకు బుధవారం దమ్మపేట మండలంలో భారత్ బంద్ లో భాగంగా మండల మాల మహానాడు అధ్యక్షులు బొజ్జ రమేష్ ఆధ్వర్యంలో స్థానిక విద్యాసంస్థలు, బ్యాంకు లను బందు నిర్వహించారు. ఈ బంద్ కార్యక్రమంలో స్థానిక వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంధు నిర్వహించిన పట్ల బొజ్జ రమేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘ నాయకులు పసుపులేటి సాంబశివరావు, జక్కం సాయి, దారా రంగారావు, వెంకీ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా ప్రతిపాదనపై చర్చ...

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 21 (అక్షరంన్యూస్)**
ప్రభుత్వ నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా ప్రతిపాదనపై చర్చకు ఖమ్మం కలెక్టరేట్ లో నేడు (గురువారం) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు (గురువారం) కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇట్టి సమావేశం ఉదయం 10.30 గంటల నుండి చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఇట్టి క్రొత్త రెవెన్యూ చట్టంపై సంప్రదింపుల సమావేశానికి మేధావులు, ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, రైతులు పాల్గొననున్నట్లు ఆయన అన్నారు. ఇట్టి సమావేశంలో వెలిబుచ్చిన బిల్లులో చేయాల్సిన మార్పులు, మెరుగైన సూచనలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బీజేఎంసీలో ఎల్ఆర్ఎస్ స్కీం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 21/ అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్ ఆర్ ఎస్ పథకం కోసం దరఖాస్తులను తీసుకుంటున్నట్లు కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలో ఎల్ ఆర్ ఎస్ స్కీంను అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ స్కీంను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ఏదైనా సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9121106519 కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

## రంగారెడ్డి జిల్లాలో చెరువుల సర్వే పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ శశాంక



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 21/ అక్షరం న్యూస్ :**
రంగారెడ్డి జిల్లాలో చెరువులను సాధ్యమైనంత త్వరగా సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ శశాంక అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి ఆర్డీఓలు, ఇరిగేషన్ అధికారులు, హెచ్ఎండిఏ, నోడల్ అధికారులతో చెరువుల సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 1075 చెరవులు ఉండగా 945 చెరువుల సర్వే పూర్తి చేయడం జరిగిందని ఇంకా 38 చెరువుల సర్వే చేయవలసి ఉందని తెలిపారు. వారంలోగా చెరువుల సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారులు గ్రామ నక్షాలను, ఫహానీలను తీసుకొని క్షేత్ర స్థాయిలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి ఎఫ్టిఐలను, బఫర్లను గుర్తిస్తూ కడీలను, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించే సమయంలో ఆయా చెరవులకు సంబంధించిన మ్యాపులను తీసుకొని వెళ్ళి పరిశీలించాలన్నారు. తొలుత క్షేత్ర స్థాయిలో మండల స్థాయి తహశీల్దార్లు, ఇరిగేషన్ ఏ.ఈలు సంయుక్తంగా తమ పరిధిలోని చెరువులను పరిశీలించి డివిజన్ స్థాయికి నివేదికలు పంపలని, ఫైనల్ సర్వే నిర్వహించిన వెంటనే ఆయా చెరువుల నివేదికలను హెచ్ఎండీఏకు పంపించాలన్నారు. ఎఫ్.టి.ఐలను, బఫర్లను గుర్తిస్తూ కడీలను ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువులు అక్రమణలకు, రియల్టర్ల కబ్జాలకు గురికాకుండా గట్టి నివారణ చర్యలు చేపట్టడంతోపాటు, ఎక్కడైన చెరువులు కబ్జాలకు గురువుతున్నట్లు సమాచారం అందితే వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఆర్డీఓలు సూరజ్ కుమార్, అనంత రెడ్డి, వెంకట్ రెడ్డి, సాయిరాం, వేణుమాధవ్, ఇరిగేషన్ డీఈ నరేందర్ రెడ్డి, హెచ్.ఎమ్.డి.ఏ నోడల్ అధికారి రమాదేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రపురి కాలనీలో రెండవ రోజు కొనసాగిన కూల్చివేతలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 21/ అక్షరం న్యూస్ : ద**
మణికొండ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు, ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు రెండవ రోజు ఉక్కు పాదం మోపారు. అందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీలో విల్లాలను కూల్చివేశారు. మొత్తం ఆరు విల్లాలను బుధవారం కూల్చి వేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదన్నారు. అక్రమంగా నిర్మాణాలు చేపడితే సీరియస్గా వివరిస్తామని అధికారులు హెచ్చరించారు. ఈ కూల్చివేతల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 21**
(అక్షరం న్యూస్) బుధవారం ఓదెల మాజీ ఎంపీటీసీ బోడ కుంటి లక్ష్మీ చిన్న స్వామి కనిష్ట పుత్రుడు చిరంజీవి సతీష్ వెన్నెల వివాహం సందర్భంగా ఓదెల గ్రామంలో సాయంత్రం కాబోయే నూతన వధూవరుల మంగళ స్నానాల కార్యక్రమానికి పెద్దపల్లి మాజీ ఎంపీ ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరై కాబోయే నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఓదెల గ్రామానికి మా కుటుంబ సభ్యులకు అభినవ సంబంధం ఎంతో ఉందని అది ఎప్పటికీ మర్చిపోనిదని సోదరులు అంతా మా కుటుంబం లాంటివారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు నూతన వధూవరులు ఏడడుగుల బంధంతో ఒకటి అవుతున్న వధూవరులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కలిసి కలకాలం జీవించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ అల్లం సతీష్ ఎర్రయ్య తో పాటు శ్రీనివాస్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## సుప్రీం కోర్టు తీర్పును నిరాదిస్తూ భారత్ బంద్ నిర్వహణ




**మద్నూర్ /ఆగస్టు 21(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**
ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ భారత్ బంద్ లో భాగంగా ఉమ్మడి మద్నూర్, డోంగ్లి మండల కేంద్రంలో బుధవారం బంద్ "వర్గీకరణ వద్దు" "ఐక్యతే ముద్దు" అని నినాదాలు చేశారు. మాల పొలిటికల్ జేఏసీ కామారెడ్డి జిల్లా చైర్మన్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు వెనక్కి తీసుకోవాలన్నారు. ఎస్సీ వర్గంలో 59 ఉప కులాలు బలంగా ఉన్నామని వర్గీకరణతో వర్గాలుగా విడిపోయి విభేదాలు వస్తాయి. కొందరు రాజకీయ ప్రయోజనాల కోసమే వర్గీకరణ కావాలని కోరుకుంటున్నారు. ఎస్సీ లో ఉన్న 59 కులాలు, దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకిస్తున్నారు అని తెలిపారు. మద్నూర్ కేంద్రంలోని పలు విధుల గుండా ర్యాలీ ఐక్యమాత్యం తో తహసీల్దార్ ముజీభోద్దీన్ కు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకాష్, సుదీర్ వాగ్మారె, మారుతి, సుధీర్, జైపాల్, సందీప్, గంగాధర్ ఎస్సీ మాలలు ఉప కులాలు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు బానిస కావద్దు

### - తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. స్వామి



**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగస్టు 21 (అక్షరం న్యూస్)**
యువత గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె స్వామి సూచించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ మాదకద్రవ్యాలు మైనర్ డ్రైవింగ్ లపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్స్ ఒత్తిడి వల్ల లేక సరదాగా కోసమో సంతోషంతో అలవాటైన డ్రగ్స్ చివరకు దుఃఖంతోనే అంతమవుతుందని అన్నారు.అంతేకాకుండా అనేక రకాల మానసిక ఆరోగ్య రుగ్మతలకు డ్రగ్స్ కారణమవుతాయని తెలిపారు.ఇలాంటి ప్రమాదకరమైన డ్రగ్స్ జోలికి తమ పిల్లలు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని సూచించారు.డ్రగ్స్ వాడటం లేదా అమ్మడం చట్టప్రకారం నేరమని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ 1985 ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఆదిత్య, హెడ్ కానిస్టేబుల్ గంగరాజు, బ్లూ కోర్టు సిబ్బంది మల్లికార్జున్, సురేష్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు తాళ్లపెంటలో జరిగే టీసీసీ పదో వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలి..

### టీసీసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం. డేవిడ్ సుదర్శనం..

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 21 (అక్షరంన్యూస్)**



ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి మండలంలోని తాళ్లపెంట గ్రామంలో ఈనెల 22వ తేదీన తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ పదవ వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి పాస్టర్లు, క్రైస్తవ సోదరులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని టీసీసీ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎం. డేవిడ్ సుదర్శనం పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా టిసిసి ఏర్పడి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. క్రైస్తవ పాస్టర్లపై దాడుల జరిగినప్పుడు, పాస్టర్ల సమస్యల పరిష్కారానికి తమ సంఘం గత పదేళ్లుగా ఎనలేని పోరాటాలు సేవలు అందించామని గుర్తు చేశారు. ఇప్పటికీ దేశంలో క్రైస్తవ పాస్టర్ లపై దాడులు జరుగుతున్నాయని, వాటిని ప్రభుత్వాలు అరికట్టాలని కోరారు. పదో వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నామని, రాష్ట్రంలోని టిసిసి ప్రతినిధులందరూ, క్రైస్తవ సోదరులు హాజరవుతారని, కావున ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రజలకు చెత్త సేకరణ పట్ల అవగాహన కల్పిస్తున్నాం


### - బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 21/ అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తున్నామని కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. బుధవారం కార్పొరేషన్ పరిధి లోని 5, 15, 16 డివిజన్లోని సాయిరాం నగర్ కాలనీ, కపిల నగర్, లక్ష్మీ నగర్, కాలనీలలో తడి పొడి చెత్తను సేకరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సేకరించిన చెత్తను వర్మీ కంపోస్ట్ ప్రక్రియను చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ లో చెత్త సేకరణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని అన్నారు. ప్రజలకు చెత్త సేకరణ పట్ల అవగాహన కల్పిస్తూ వందశాతం చెత్తను సేకరిస్తున్నట్లు వివరించారు. ప్రజలు ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా సహకరించి చెత్తను సిబ్బందికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, జవాన్లు కృష్ణ, వెంకటేష్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ కాంపౌండ్ వాల్ కు మూడు లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే

**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 21**




(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని గోపరపల్లి మండల పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ కోసం ఎస్డిఎఫ్ నిధులు మూడు లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అదేవిధంగా గతంలో ఎంపీటీసీ నిధుల నుండి లక్ష రూపాయలు మంజూరు చేయించారు మొత్తం నాలుగు లక్షలతో త్వరలో త్వరలో ప్రారంభిస్తామని ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు మరియు మాజీ ఎంపీటీసీ గోపు లావణ్య నారాయణరెడ్డి కి మరియు ఇతర నాయకులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఉపాధ్యాయ బృందం

# విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం....

### విద్యార్థులతో పాఠశాలలో మౌళిక సదుపాయాలు, విద్యా బోధన ఎలా ఉంది అడిగి తెలుసుకున్న...-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 21 (అక్షరంన్యూస్)**
బుధవారం ప్రభుత్వ పాఠశాల భోజనం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాఠశాలలో మౌళిక సదుపాయాలు, విద్యా బోధన ఎలా ఉంది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్య కు ప్రాధాన్యత నిచ్చి, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం తో అటు పాఠశాలల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుందని, గొప్ప లక్ష్యం ఏర్పరచుకొని, ఏకాగ్రత, పట్టుదల తో లక్ష్య సాధన చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాల భోజనం కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో భోజనం చేసి, భోజనం నాణ్యత, పాఠశాల సమస్యలు, సౌకర్యాలపై నివేదిక సమర్పిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు.

## ప్రశంసాపత్రాలు అందజేసి, అభినందించిన..

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 21 (అక్షరంన్యూస్)**
స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించికొని విశిష్ట సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రశంసాపత్రాలు అందజేసి, అభినందించారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించి, బదిలీపై పొరుగు జిల్లాకు వెళుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస రావులను కలెక్టర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సెక్షన్ 80సి పరిమితి ఈసారైనా పెరిగేనా?.. చివరిసారి ఎప్పుడు సవరించారు?




ఇంటర్నెట్ డెస్క్: ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు సెక్షన్ 80సి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బడ్జెట్ వచ్చిన ప్రతిసారీ వేతన జీవులు ఆశగా ఎదురుచూసే వాటిలో శ్లాబుల సవరణ ఒకటైతే..సెక్షన్ 80సి రెండోది. కేంద్రం పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది. ఈ సారైనా 80సి పరిమితి పెంచుతారా? అని మధ్యతరగతి ఉద్యోగులు ఆశగా ఎదురుచూస్తున్నారు.ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 80సి కింద రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు పొందొచ్చు. వ్యక్తిగత ఆదాయపు పన్ను భారాన్ని తగ్గించుకోవడానికి ఈ మినహాయింపును చాలా మంది వినియోగించుకుంటూ ఉంటారు. పాత పన్ను విధానంలో మాత్రమే ఈ సెక్షన్ కింద మినహాయింపులు పొందొచ్చు. అయితే, చివరిసారిగా 2014లో సెక్షన్ 80సి పరిమితిని సవరించారు. మోదీ ప్రభుత్వం తొలిసారి అధికారంలోకి వచ్చాక నాటి ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షలకు పెంచారు. 10 ఏళ్లుగా ఆ మొత్తాన్ని సవరించలేదు. దశాబ్దం పూర్తయిన సందర్భంగా ఈసారైనా పరిమితిని పెంచుతారా? అని వేతన జీవులు ఆశగా ఎదురుచూస్తున్నారు.ఎందుకు ముఖ్యం..?గృహ రుణాలు, జీవిత బీమా పాలసీలతో పాటు పీపీఎఫ్, ఈపీఎఫ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, నేషనల్ పెన్షన్ స్కీమ్, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్, బ్యాంకులు, పోస్టాఫీసుల్లో చేసే 5 ఏళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఈఎల్ఎస్ఎస్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు ఈ సెక్షన్ పరిధిలోకి వస్తాయి. ఒకవేళ పెట్టుబడుల పరిమితి రూ.1.50 లక్షలు దాటినా రూ.1.5 లక్షల వరకే మినహాయింపులకు అనుమతిస్తారు. ఏడాదిలో ఒక వ్యక్తికి అందే మొత్తం స్థూల ఆదాయంలో సెక్షన్ 80సిని మినహాయించాక పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని లెక్కిస్తారు. అయితే, ఈ పదేళ్లలో వ్యక్తుల ఆదాయాలు భారీగా పెరిగాయి. ఆ మేర పరిమితి పెరగాలని వేతన జీవులు కోరుకుంటున్నారు. ఈ పరిమితి పెరిగితే పన్ను భారం తగ్గి.. ఆ మేర పొదుపు పెంచుకోవడానికి వీలు పడుతుంది. అందుకే ఈ పరిమితిని పెంచాలని పలువురు కోరుతున్నారు.

# ఫ్లాట్‌గా ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు.. నిఫ్టీ ఏ 23,740




ముంబయి: అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల మధ్య దేశీయ స్టాక్ సూచీలు బుధవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి.ఉదయం 9:21 గంటల సమయంలో సెన్సెక్స్ 37 పాయింట్ల లాభంతో 78,090 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 18 పాయింట్లు పెరిగి 23,739 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.45 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్‌-30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎల్ అండ్ టీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, టీసీఎస్, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌యూఎల్, ఇన్ఫోసిస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎం అండ్ ఎం, టాటా స్టీల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సన్‌ఫార్మా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, టైటన్, ఎస్‌బీఐ, ఏషియన్ పెయింట్స్, మారుతీ, అదానీ పోర్ట్స్, రిలయన్స్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి.అమెరికా మార్కెట్లు మంగళవారం మిశ్రమంగా ముగిశాయి. ఎన్విడియా స్టాక్ పుంజుకోవటంతో నాస్డాక్, ఎస్ అండ్ పీ 500 సూచీలు లాభపడ్డాయి. డోజోన్స్ నష్టాలను నమోదు చేసింది. నేడు ఆసియా-పసిఫిక్ సూచీలు సైతం మిశ్రమంగా ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 85.35 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు మంగళవారం నికరంగా రూ.1,176 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.150 కోట్ల వాటాలను అమ్మేశారు.

# రోడ్లు సరిగా లేకపోతే.. టోల్ వసూలు చేయొద్దు: గడ్కరీ



దిల్లీ: టోల్ ఛార్జీల వసూలు గురించి కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. రోడ్లు సరిగా నిర్వహించలేనప్పుడు టోల్ వసూలు చేయొద్దని ఆయా ఏజెన్సీలకు సూచించారు.గుంతలతో కూడిన రోడ్లు, టోల్ ప్లాజాల వద్ద రద్దీ.. ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. శాటిలైట్ ఆధారిత టోల్ వసూలుపై నిర్వహించిన గ్లోబల్ వర్క్‌షాప్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."మీరు మంచి సేవలు అందించలేనప్పుడు టోల్ ఛార్జీ వసూలు చేయొద్దు. రోడ్లు బాగా లేకపోతే ప్రజలు హర్షించారు. చాలామంది ఇప్పటికే సోషల్‌మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. కాబట్టి మంచి రోడ్లు అందివ్వలేనప్పుడు టోల్ వసూలు చేయకూడదు. ఒకవేళ గుంతలతో కూడిన రోడ్లపై టోల్ వసూలు చేస్తే రాజకీయ నాయకులుగా మేం ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది" అని గడ్కరీ అన్నారు. టోల్ ప్లాజాల వద్ద ఆలస్యం కాకుండా చూడాలని నేషనల్ హైవే ఫీల్డ్ ఆఫీసర్లకు సూచించారు.శాటిలైట్ ఆధారిత టోల్ ఛార్జీల వసూలు విధానాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభించనున్నట్లు గడ్కరీ తెలిపారు. తొలి దశలో 5 వేల కిలోమీటర్ల రహదారులపై ఈ టోల్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. తొలుత కమర్షియల్ వాహనాలకు ఒక లేన్‌లో అనుమతిస్తారు. టోల్ వసూలుకు కీలకమైన వెహికల్ ట్రాకర్ సిస్టమ్ యూనిట్‌ను ఆయా వాహనాల్లో అమర్చాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగాల్సిన అవసరం ఉండదు. దశలవారీగా ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నారు. ఈ విధానం వల్ల ప్రభుత్వానికి రూ.10వేల కోట్లు అదనపు ఆదాయం సమకూరనుందని గడ్కరీ తెలిపారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## బీరకాయ అలసందల కూర



**కావలసినవి:** బీరకాయలు: రెండు పెద్దవి, పచ్చిమిర్చి: ఆరు, బొబ్బర్లు: కప్పు, నూనె: పావుకప్పు, జీలకర్ర: చెంచా, ఆవాలు: చెంచా, ఉల్లిపాయ: ఒకటి, కరివేపాకు రెబ్బలు: రెండు, అల్లంవెల్లుల్లి పేస్టు: చెంచా, పసుపు: పావుచెంచా, ఉప్పు: తగినంత, దనియాలపొడి: చెంచా, కారం: అరచెంచా.

**తయారీ విధానం:** బొబ్బర్లను ముందురోజు నానబెట్టుకుని మర్నాడు కుక్కర్‌లో మూడు కూతలు వచ్చేవరకూ ఉడికించుకోవాలి. బీరకాయల చెక్కు తీసి చిన్న ముక్కల్లా కోసి పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్‌మీద కడాయిని పెట్టి నూనె వేసి జీలకర్ర, ఆవాలు వేయించుకోవాలి.

తరవాత అల్లంవెల్లుల్లి పేస్టు, ఉల్లిపాయముక్కలు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కరివేపాకు వేసి మరోసారి వేయించాలి. ఉల్లిపాయ ముక్కలు ఎర్రగా వేగాక ఉడికించుకున్న బొబ్బర్లు, బీరకాయ ముక్కలు, పసుపు వేసి కలిపి మూత పెట్టాలి. బీరకాయ ముక్కలు మెత్తబడ్డాక తగినంత ఉప్పు, దనియాలపొడి, కారం వేసి కలిపి కూర దగ్గరకు అయ్యాక స్టవ్‌ని కట్టేయాలి.


## ముఖాన్ని మెరిపించే ఫేషియల్!

ముఖాన్ని అందంగా మెరిపించడానికి వివిధ రకాల ఫేషియల్స్‌ను ప్రయత్నించడం తెలిసిందే. ఈ క్రమంలో బాగా ప్రాచుర్యం పొందిన ఫేషియల్స్‌లో ఆక్సిజన్ ఫేషియల్ కూడా ఒకటి..!తక్కువ సమయంలో మోమును మెరిపించుకోవడానికి ఉపయోగపడే ఈ విధానం ద్వారా చర్మానికి చేకూరే ప్రయోజనాలు కూడా చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు.అతి తక్కువ సమయంలోనే చర్మానికి మెరుపును అందించడానికి తోడ్పడే వివిధ రకాల ఫేషియల్స్‌లో ఆక్సిజన్ ఫేషియల్ కూడా ఒకటి. ఇందులో భాగంగా గాఢత ఎక్కువగా ఉండే ఆక్సిజన్ పరమాణువులను ముఖం, మెడ వంటి బయటకు కనిపించే భాగాలపై స్ప్రే చేస్తారు. విటమిన్లు, ఖనిజాలు, అత్యవసర పోషకాలు, వివిధ మొక్కల సారం.. వంటి వాటితో కూడిన ఈ స్ప్రే చర్మాన్ని మృదువుగా మార్చడంతో పాటు ముఖం ఆకర్షణీయంగా కనిపించేలా చేస్తుంది. అంతేకాదు.. చర్మంలోని ప్రతి కణానికి ఆక్సిజన్‌ను అందించి లోపలి నుంచి మెరుపును అందిస్తుంది అంటున్నారు నిపుణులు.ఎలాగైతే స్వచ్ఛమైన ఆక్సిజన్ మనకు ఆరోగ్యాన్ని అందిస్తుందో.. అలాగే ఆక్సిజన్ ఫేషియల్ కూడా చర్మ ఆరోగ్యాన్ని పెంచి మోముకు అందాన్ని చేకూర్చుతుంది. లైట్, సీరం, మసాజ్.. ఇలా మూడంచెల విధానం ద్వారా చేసే ఈ సౌందర్య చికిత్స వల్ల ఇంకా చాలా ఉపయోగాలే ఉన్నాయట. చర్మ సౌందర్యాన్ని పెంపొందించడంలో కొలాజెన్ పాత్ర ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇది చర్మానికి సాగే గుణాన్ని అందించి వయసు పైబడిన ఛాయలు దరిచేరకుండా కాపాడుతుంది. అయితే ఇలా అందాన్ని పెంపొందించుకోవాలంటే చర్మంలో కొలాజెన్ ఉత్పత్తి సక్రమంగా జరగాలి. అందుకు ఆక్సిజన్ ఫేషియల్ ఎంతగానో దోహదం చేస్తుంది. ఆక్సిజన్ ఫేషియల్ చర్మంపై పేరుకున్న జిడ్డు, మలినాలు, మృతకణాలు వంటివి తొలగించడంలో సహాయపడుతుంది. అంతేకాదు.. ఇది మూసుకుపోయిన చర్మరంధ్రాలను తెరిచి చర్మఛాయను రెట్టింపు చేస్తుంది. అలాగే ఈ పద్ధతి చెంపలకు సహజసిద్ధమైన బ్లష్‌లా కూడా పనిచేస్తుంది.



కాలుష్యం, వాతావరణ మార్పులు.. వంటి వాటి వల్ల చర్మం తేమను కోల్పోవడం సహజమే. ఫలితంగా వివిధ రకాల సౌందర్య సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉంటుంది. మరి, అలా జరగకుండా చర్మం తిరిగి తేమను సంతరించుకోవాలంటే అది ఆక్సిజన్ ఫేషియల్‌తోనే సాధ్యపడుతుంది. ఇది చర్మం లోపలి పొరలకు తేమను అందించడంతో పాటు చర్మపు పీహెచ్ స్థాయుల్ని అదుపులో ఉంచుతుంది. తద్వారా ఎలాంటి సౌందర్యపరమైన సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తపడవచ్చు. చాలామంది అమ్మాయిలు ఎదుర్కొనే సౌందర్యపరమైన సమస్యల్లో మొటిమలు ప్రధానమైనవి. మరి, ఈ సమస్య నుంచి బయటపడేందుకు కూడా ఆక్సిజన్ ఫేషియల్ ఒక చక్కటి మార్గం.

## ఆ.. ఆరుగురు!



పూర్వం అవంతీపురం సామ్రాజ్యాన్ని పరాక్రమ సేనుడు పాలించేవాడు. రాజు ఎంతో ధైర్యవంతుడు. పరాక్రమ వంతుడు, బలవంతుడు కూడా. పరాక్రమ సేనుణ్ని 'భుజబలుడు' అనీ పిలిచేవారు. చుట్టుపక్కల ఉండే చాలా రాజ్యాలతో యుద్ధం చేసి వాటిని తన రాజ్యంలో కలుపుకోవడమో, తమ సామంత రాజ్యంగా చేసుకోవడమో చేసేవాడు. పరిపాలనలోనూ ఉత్తమంగానే ఉండేవాడు. ఈ భూ ప్రపంచం మొత్తం మీద తనకంటే బలవంతులు ఎవరూ లేరనే గర్వం రాను రాను పరాక్రమ సేనుడిలో పెరిగిపోయింది. అందుకే మంత్రి, సేనాని ఎంత చెప్పినా వినకుండా వేటకు ఒంటరిగానే వెళ్లిపోయేవాడు. 'మనకు ఎంతో మంది శత్రువులున్నారు. ఇలా ఒంటరిగా వెళ్లడం ఏ మాత్రం శ్రేయస్కరం కాదు' అని రాణి భార్య ఎన్నిసార్లు హెచ్చరించినా పట్టించుకునేవాడు కాదు. ఎప్పటిలానే ఓసారి ఒక్కడే వేటకు వెళ్లాడు. ఇంతలో ఓ ఆరుగురు ముసుగు మనుషులు వెనకవైపు నుంచి రాజు మీద దాడి చేసి, చెట్టుకు ఇనుప గొలుసులతో కట్టేశారు. ఊహించని ఈ పరిణామానికి ఏం చేయాలో పరాక్రమసేనుడికి అర్థం కాలేదు. తాళ్లనైతే తాను తెంపుకోగలడు కానీ.. ఎంత ప్రయత్నించినా ఇనుప గొలుసుల నుంచి బయటపడలేకపోయాడు. వెంటనే అతడికి తన క్షేమం కోరి ఒంటరిగా బయటకు వెళ్లొద్దని భార్య, మంత్రి, సేనాని చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి. వాటిని పెడ చెవిన పెట్టకుండా ఉంటే బాగుండేది అనుకున్నాడు. అయినా చేతులు కాలాక ఆకులు పట్టుకుని ఏం లాభం అని బాధపడ్డాడు. కాసేపటి తర్వాత ఆ ఆరుగురు తమ ముఖాలకున్న ముసుగులు తొలగించారు. వారిలో ఒకరు మంత్రి, మరొకరు సేనాని, మిగతా నలుగురు తన అంగరక్షకులే. 'మన్నించండి మహారాజా.. మేం ఎంత చెప్పినా... మీరు వినడం లేదు. ఒంటరిగా వేటకు వెళితే ఎలాంటి ప్రమాదం జరిగే అవకాశం ఉందో.. మీకు అనుభవపూర్వకంగా చెప్పడం కోసమే రాణిగారి అనుమతితోనే మేం ఇలా చేయాల్సి వచ్చింది' అని మంత్రి, సేనాని వినయ ంగా చెప్పి కట్టు విప్పారు. రాజు కు ముందు కోపం వచ్చినా... ఇదంతా తన క్షేమం కోసం, తన రాజ్యం మేలు కోసమే అని అర్థం చేసుకుని వారిని అభినందిం చాడు. తర్వాత వారికి విలువైన కా నుకలు అందించాడు. ఆ తర్వాత ఇంకెప్పుడూ రాజు తగిన రక్షణ లేకుండా బయటకు వెళ్లలేదు.

# ప్రశాంతతకు నిలయంగా భక్త రామదాసు ధ్యాన మందిరం..

- ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తాం ..
- రామదాసు ధ్యాన మందిర ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి ..
- పాత జ్ఞాపకాలను పదిలం చేయడం సంతోషకరం... ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 21 (అక్షరంన్యూస్):** నేలకొండపల్లి: శ్రీ సీతారాముల వారి జీవిత విశేషాలు, భక్త రామదాసు భక్తిని కళ్ళకు కట్టినట్లు కుడ్య చిత్రాలతో కూడిన భక్త రామదాసు ధ్యాన మందిరం ప్రశాంతతకు నిలయంగా ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.3 కోట్ల వ్యయంతో భక్త రామదాసు జన్మస్థలం నేలకొండపల్లిలో నిర్మించిన ధ్యాన మందిరాన్ని మంత్రి పొంగులేటి ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలల సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి, ధ్యాన మందిరంలోని నిర్మాణ శైలిని ఆసక్తిగా పరిశీలించారు. కొన్ని శతాబ్దాల కిందట భక్త రామదాసు జీవించిన గృహంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాములోరి మీద ఉన్న అపారమైన దైవ భక్తితో భద్రాచలంలో దేవాలయాన్ని కట్టించారని.. అంతటి మహా భక్తుని ఆడిటోరియం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. భక్త రామదాసు నిర్వాహక కమిటీ బాధ్యుల సూచన మేరకు..ఈ ఆడిటోరియం చుట్టూ ప్రహరీ నిర్మిస్తామని అభయమిచ్చారు. నేలకొండపల్లిని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ఇక్కడ బౌద్ధ స్థూపాన్ని అభివృద్ధి చేస్తామని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చేలా చూస్తామని తెలిపారు. మార్పు రావాలని ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని, వారి సంక్షేమమే తమ లక్ష్యం అని అన్నారు. రాములోరి కోసం భక్తరామదాసు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుసనీ..ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. అన్ని వర్గాల సంక్షేమం కోసం తాము నిరంతరం పనిచేస్తామని ప్రకటించారు.

**ఇది చాలా శుభ పరిణామం..:ఖమ్మం ఎంపీ**

శతాబ్దాల కిందట భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి దేవస్థానాన్ని కట్టించిన భక్త రామదాసు పేరిట ధ్యాన మందిరాన్ని నిర్మించడం ఎంతో శుభ పరిణామం అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. భవిష్యత్తులో ఇక్కడ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి..







- అప్పులు ఇచ్చేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో ఎందుకు..
- రుణమాఫీ కాలయాపన చేయడం కోసం దరఖాస్తులు స్వీకరణ..
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏన్కూరు లో రైతులు ధర్నా...

**ఖమ్మం/ వైరా ఆగస్టు 21 (అక్షరంన్యూస్) ఏన్కూరు :** రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో విధించడం వల్ల 70 శాతం రైతులకు రుణమాఫీ పొందలేని పరిస్థితి ఏర్పడింది అని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి అని, రేషన్ కార్డు నిబంధనలు తొలగించి, పహణి నకల మీద రుణం తీసుకుని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని, రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రైతు ఎకౌంటు కు జమ చేయాలని, బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని డిమాండ్ చేస్తూ ...

బుధవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏన్కూరు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించి వ్యవసాయ అధికారి నరసింహారావు కి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు రుణమాఫీ ఖమ్మం జిల్లా లో 30 శాతం రైతులకు మాత్రమే ఇప్పటి వరకు జరిగింది అని మూడు లక్షల డెబ్బై ఒక వేల మంది రైతులు అర్హులు జాబితాలో ఉంటే కేవలం 1 లక్ష 15 వేల మంది రైతులకు మూడు విడతల్లో కలిపి రుణమాఫీ జరిగింది అని మిగితా రెండు లక్షల ఏభై ఆరు వేల మంది రైతులు చేతుల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు పాస్ పుస్తకాలు తీసుకుని వ్యవసాయ శాఖ కార్యాలయాలు, రైతు వేదికలు, బ్యాంకులు చుట్టూ డెంగీ, చికెన్ గున్యా, వైరల్ ఇన్ఫెక్షన్ జ్వరాలు తో నడవలేని స్థితిలో తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు రోజు కో ప్రకటన చేస్తూ రైతులను మరింత గందరగోళం చేస్తున్నారు అని వ్యవసాయ శాఖ 31 రకాల సాంకేతిక సమస్యలు పరిష్కారం చేసి బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలి అని డిమాండ్ చేశారు గతంలో పహణినకల మీ పహణి ద్వారా బ్యాంకు రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాణోత్ బాలాజీ, సిపిఎం మండల కార్యదర్శి దొంతిబోయిన నాగేశ్వరరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు తమ్మినేని వెంకటయ్య, కార్యదర్శి గుండా సత్యనారాయణ రెడ్డి, రేపల్లె వాడ మాజీ ఎంపిటిసి లక్ష్మా, రైతు సంఘం నాయకులు రేగళ్ళ తిరుమల రావు, స్వర్ణ కృష్ణారావు, ఇటికాల లెనిన్,రాయమాధరం మాజీ సర్పంచ్ బిక్షం జన్నారం మాజీ సర్పంచ్ దుద్యా, నామా కృష్ణారావు , మన్నేపల్లి మోహన్ రావు, నేల పట్ల బాబు, మధు, సీతారామయ్య, చంద్రయ్య రైతులు పాల్గొన్నారు.

# సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- అన్ని దానాల్లో కెల్లా రక్తదానం మిన్న వెల్ఫేర్ :జీఎం.శామ్యూల్ సుధాకర్



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఆగస్టు.21/ అక్షరం న్యూస్:** అన్ని దానాల్లో కెల్లా రక్తదానం మిన్న వెల్ఫేర్ జీఎం.శామ్యూల్ సుధాకర్ పేర్కొన్నారు. కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ వద్దగల సీమ కార్నర్ కాంప్లెక్స్ లో తల సేమియా సైకిల్ సెల్ సొసైటీ వారి అభ్యర్థన మేర సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిఎం వెల్ఫేర్ శామ్యూల్ సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ చాలామంది చిన్న పిల్లలు రక్తహీనత కారణంగా బాధపడుతున్నారని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఆ పిల్లలకు రక్తాన్ని అందుబాటులో ఉంచి వారిని ప్రాణాపాయస్థితి నుంచి కాపాడవచ్చని, సమాజంలో నలుగురికి ఉపయోగపడే కార్యక్రమాల్లో యువత ముందుకు రావాలని, అన్ని దానాల్లోకెల్లా రక్తదానం చాలా విలువైందని, సోషల్ వెల్ఫేర్ కార్యక్రమాల్లో యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొని నవ సమాజ నిర్మాణంలో తమ వంతు బాధ్యత నిర్వహించాలని ,ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి ఒకరికి ఎదుటి వారికి సహాయం చేయాలని ఆలోచనను కలుగుతుందని, ఇలాంటి మంచి కార్యక్రమాలను చేపట్టిన సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహకరించిన వారందరికీ సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి. రజాక్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఐఎన్టీసీ నాయకులు పీతాంబరం, హెచ్ఎంఎస్ నాయకులు ఆంజనేయులు , జమాతే ఇస్లామీ హింద్ నాయకులు బాసిత్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌస్, సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఆసిఫ్, ట్రెజరర్ కరీం, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గౌస్ ,షకీల్ ,అజీమ్, జల్లి కిరణ్ యాకూబ్,అనీఫ్, పాష, రహీం, రాజేశ్వరరావు ,శివ, సురేందర్ , సోను,అసోసియేషన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పైలు గా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్..



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 21 (అక్షరంన్యూస్):** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లోని వివిధ పోలీస్ స్టేషన్లలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై) గా భాధ్యతలు నిర్వహిస్తూ....ఎస్సైలుగా పదోన్నతి పొందిన వి. చంద్రశేఖర్ రావు, బి. పూల్లరావు, కె.నగేందర్ రావు తో పాటు హెడ్ కానిస్టేబుల్ గా భాధ్యతలు నిర్వహిస్తూ.... ఏఎస్సైలుగా పదోన్నతి పొందిన బి.భస్వనారయణ, టి. సూర్యచంద్రరావు లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## వైరాలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక మాలల కమిటీ భారత్ బంద్..



**ఖమ్మం/వైరా ఆగస్టు 21 (అక్షరంన్యూస్):** ఇటీవలే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయొచ్చు అన్న తీర్పును వ్యతిరేకిస్తూ కేంద్ర రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక మాలల కమిటీ ఇచ్చిన భారత్ బంద్ పిలుపు మేరకు వైరా పట్టణంలో పెద్ద ఎత్తున మాల సహోదరులు భారత బందులో భాగంగా మధిర రింగ్ రోడ్డు సెంటర్ నుంచి ద్విచక్ర వాహనాల ర్యాలీ అదే విధంగా వైరా పాత సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూల దండ వేసి ,అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశంగా, నియంత్రత్తంగా అలనాడు 30 సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు వర్గీకరణను అమలు చేశాడో ఆనాడు సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ, ఇది చెల్లదని రద్దు చేసిందో మరి ఈనాడు అదే సుప్రీంకోర్టు వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసుకోవచ్చన్న తీర్పును మాలల అందరు కూడా సమైక్యంగా వ్యతిరేకిస్తూ, ఆనాటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ ఉద్దేశంతో నైతే దళితులందరు ఐక్యంగా ఉండాలి, దళిత అభివృద్ధికి ఎంతో కృషిచేసి , వారి అభ్యుదయాన్ని కోరుకున్నారు. కానీ ఈనాటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి యొక్క స్వలాభం కోసం దళితులను విచ్చిన్నం చేయటానికి కుట్రలు చేస్తూ ఉంది .ఈ కుట్రలో భాగంగా ఈనాడు ఈ యొక్క వర్గీకరణ అంశాన్ని కేంద్ర సుప్రీంకోర్టును ఒక పావుగా వాడుకొని, రాజ్యాంగానికి లోబడకుండా, పార్లమెంటుకు లోబడకుండా ఈ విధంగా తీర్పునీయటం న్యాయ సమ్మతం కాదని భారతదేశం వ్యాప్తంగా ఈ యొక్క కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మద్దెల రవి, అప్పం సురేష్, మోటపోతుల సురేష్, నరేష్ , సూతకాని శ్రీకాంత్ ,తుమ్మల చిన్ని, ప్రసాద్ ,బాలరాజ్ సంజీవరావు, నారాయణ రత్నాకర్ , దొంతి నరసింహారావు ,బాల, వనమా క్రాంతి, జగదీష్ ,వరపర్ల బాబురావు రవి, వసంతరావు, గోపి నాగరాజు, చార్లెస్, ఫ్రాన్సిస్,విజయ్, హర్లప్ప ,తదితరులు పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ అద్వర్యంలో ఆర్థిక సహాయం..

- తిరుపతిరావు కుటుంబానికి 5000 ఆర్థిక సాయం అందజేత..




**ఖమ్మం/ వైరా ఆగస్టు 21 (అక్షరంన్యూస్):** వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ అద్వర్యంలో వైరా ఇందిరమ్మ కాలనీ కి చెందిన తిరుపతిరావు కు కుటుంబ ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయలను డాక్టర్ కాపా మురళీకృష్ణ ఉంద్రు శ్యామ్ బాబు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ జీవనోపాధి లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నందున సహాయం అందించాము అని తెలిపారు. లైన్స్ క్లబ్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, లగడపాటి ప్రభాకరరావు, జోన్ చైర్ పర్సన్ ఉంద్రు వరలక్ష్మి, సెక్రటరీ జాలా పుల్లారావు, జాలా మహాలక్ష్మి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

- తల్లాడ వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్..




**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 21 (అక్షరంన్యూస్):** తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కొత్త మిట్టపల్లి బాలపేట నూతనకల్ గ్రామాలలో ఆరోగ్య శిబిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపులకు హాజరైన వారికి మన ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. నీటి నిల్వలు ఉన్నట్లయితే వాటిలో దోమలు వృద్ధి చెంది జ్వరం కేసుల సంఖ్య పెరిగి అవకాశం ఉన్నది. కాబట్టి ప్రజలందరూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా కాలవలను మురికి నీటి గుంటలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ శిబిరములలో డాక్టర్ నీష్మ, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ విజయ చందర్ హెల్త్ సూపర్వైజర్లు పెద్ద పుల్లయ్య, ఝూన్సీ, లక్ష్మి, ఏఎన్ఎంలు పద్మ, శిరీష, రాజు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ యాదక్క త్యాగం వృధా కాదు

-సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు భూర్కా వెంకటయ్య

**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ ఆగస్టు 21(అక్షరం న్యూస్):**కొత్తగూడ మండలం లోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ వెలుబెల్లి మాజీ సర్పంచ్ కామ్రేడ్ ఈక యాదక్క త్యాగం వృధా కాదని న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బుర్కా వెంకటయ్య అన్నారు. మండలంలోని వెలిబెల్లి గ్రామం లో సిపిఐ ఎంఎల్ న్యూడిమోక్రసీ మాజీ సర్పంచ్ ఈక యాదక్క ఇటీవలే అనారోగ్య రీత్యా మరణించగా సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ గంగారం సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వరి స్వగ్రామానికి వెళ్లి కామ్రేడ్ యాదక్క మృతదేహంపై ఎర్ర జెండా కప్పి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు భూర్కా వెంకటయ్య మాట్లాడుతూ ఆదివాసీ సామాజిక వర్గంలో ఏజెన్సీ గ్రామం లో మహిళలు రాజకీయాల్లో ఉండాలనే ఎర్రజండా లక్ష్యం సాధనలో న్యూ డెమోక్రసి కి దొరికిన ఆదివాసీ ఆణిముత్యం కామ్రేడ్ యాదక్క అని అన్నారు.మండలంలోని వేలుబెల్లి గ్రామపంచాయతీ మొదటి మహిళా సర్పంచ్ గా ఎర్రజండా పార్టీ వెలుగు లో పరిపాలించిన ఈక యాదక్క మృతి ఈ ప్రాంతానికి తీరని లోటని అన్నారు.నిస్వార్థపు జీవితాన్ని తుదికంఠ కొనసాగిందని,మహిళ సంఘాలను బలోపేతం చేయడంలో కృషి చేసిన చరిత్ర యాదక్క ది అని అన్నారు.ఆమె మరణం విప్లవ శ్రేణులకు, వేలుబెల్లి గ్రామానికి తీరని లోటని అన్నారు. కామ్రేడ్ యాదక్క ఆశయాలు ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని కామ్రేడ్ యాదక్క ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు, ఇఫ్ట్ ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు కామ్రేడ్ యాదక్క త్యాగం వృధా కాదు సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు భూర్కా వెంకటయ్య కొత్తగూడ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ వెలుబెల్లి మాజీ సర్పంచ్ కామ్రేడ్ ఈక యాదక్క త్యాగం వృధా కాదని న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బుర్కా వెంకటయ్య అన్నారు. మండలంలోని వేలుబెల్లి గ్రామం లో సిపిఐ ఎంఎల్ న్యూడిమోక్రసీ మాజీ సర్పంచ్ ఈక యాదక్క ఇటీవలే అనారోగ్య రీత్యా మరణించగా సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ గంగారం సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వరి స్వగ్రామానికి వెళ్లి కామ్రేడ్ యాదక్క మృతదేహంపై ఎర్ర జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు భూర్కా వెంకటయ్య మాట్లాడుతూ ఆదివాసీ సామాజిక వర్గంలో ఏజెన్సీ గ్రామం లో మహిళలు రాజకీయాల్లో ఉండాలనే ఎర్రజండా లక్ష్యం సాధనలో న్యూ డెమోక్రసి కి దొరికిన ఆదివాసీ ఆణిముత్యం కామ్రేడ్ యాదక్క అని అన్నారు.మండలంలోని వేలుబెల్లి గ్రామపంచాయతీ మొదటి మహిళా సర్పంచ్ గా ఎర్రజండా పార్టీ వెలుగు లో పరిపాలించిన ఈక యాదక్క మృతి ఈ ప్రాంతానికి తీరని లోటని అన్నారు.నిస్వార్థపు జీవితాన్ని తుదికంఠ కొనసాగిందని,మహిళ సంఘాలను బలోపేతం చేయడంలో కృషి చేసిన చరిత్ర యాదక్క ది అని అన్నారు.ఆమె మరణం విప్లవ శ్రేణులకు, వేలుబెల్లి గ్రామానికి తీరని లోటని అన్నారు. కామ్రేడ్ యాదక్క ఆశయాలు ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని కామ్రేడ్ యాదక్క ఆశయ సాధన కోసం



ప్రతి ఒక్కరు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు, ఇఫ్ట్ ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు గజ్జి సోమన్న, జామ్లు,కొంరయ్య, గట్టి రమేష్, ఈసం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాని రైతులు దరఖాస్తు చేసుకోండి



**చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 21 (అక్షరం న్యూస్ ):** పది రోజుల వరకు అనగా బుధవారం నుంచి పది రోజుల వరకు రైతులకు ఏదైనా కారణం చే రుణమాఫీ కానీ వారు చొప్పదండి లోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ (వ్యవసాయ అధికారి, అన్ని క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి )- సిబ్బంది రుణమాఫీ సమస్యల పై దరఖాస్తులు స్వీకరించబడుతాయని చొప్పదండి మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ తెలిపారు.

## రక్తదానం చేసిన భూపాల పట్నం యువకుడు



**చొప్పదండి /కరీంనగర్, ఆగస్టు 21 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ , నగునూర్ ప్రతిమ ఆసుపత్రిలో అత్యవసర సమయంలో డయాలసిస్ కోసం కోసం రక్తం అవసరం కాగా , చొప్పదండి మండల భూపాల పట్నం గ్రామం కి చెందిన మంద పవన్ ఫోన్ ద్వారా విషయం తెలుసు కొని తన ఓ పాజిటివ్ రక్తాన్ని 3వ సారి డొనేట్ చేసి విలువైన ప్రాణలని కాపాడారు. అత్యవసర సమయంలో రక్త దానం చేసిన సందర్భంగా బ్లడ్ డొనేషన్ మోటివేటర్, లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి వైస్ ప్రెసిడెంట్ లయన్ గొల్ల పెల్లి నరేష్ రక్త దాత తోటి గ్రామస్తుడు అయిన పవన్ ను అభినందించారు . అలాగే ప్రతి ఒక్క యువకుడు మూడు నెలలకి ,అలాగే పెళ్ళి రోజులు, పుట్టిన రోజుల సందర్భంగా కూడా స్వచ్ఛద్దంగా ముందుకి వచ్చి రక్త దానం చేసి విలువైన ప్రాణాలని కాపాడాలని నరేష్ కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**జనగామజిల్లా /రఘునాథపల్లి/( అక్షరంన్యూస్ ), ఆగస్టు 21:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై మండలంలోని గోవర్ధనగిరి వద్ద బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన నక్కల ఉపేందర్(38) ప్లంబింగ్ పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతూ కుటుంబాన్ని పోషిం చుకుంటున్నాడు. రాఖీ పౌర్ణమి సందర్భంగా తన సోదరులకు రాఖీ కట్టేందుకు ఉపేందర్ భార్య హైమావతి తన త ల్లిగారైన స్టేషన్ ఘనపూర్ మండలంలోని మీదికొండ గ్రామానికి వెళ్లింది. ఫ్లబింగ్ పనులు ముగించుకున్న ఉపేందర్ తన భార్యను తీసుకరావడానికి వెల్ది నుండి మోటారు సైకిల్ పై మీదికొండకు వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం వెనుక నుండి ఢీకుంది. ఘటనలో ఉపేందర్ మోటారు సైకిల్ పైనుండి రోడ్డుపై పడడంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య హైమావతి, కుమారుడు శివప్రసాద్, కూతురు కావ్యశ్రీ ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## ముస్తఫాను పరామర్శించిన ఎంపీ రఘురాం రెడ్డి..



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 21 (అక్షరంన్యూస్):** ఖమ్మం: కాంగ్రెస్ జిల్లా మైనారిటీ నాయకులు మహమ్మద్ ముస్తఫా తండ్రి ఘని ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.. బుధవారం రాత్రి వారి నివాసానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వెళ్లి.. ముస్తఫా ను, ఆయన సతీమణి కార్పొరేటర్ రఫీదా బేగం ను పరామర్శించారు. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఇతర కుటుంబ సభ్యులతో మాట్లాడి.. ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలోని పలు గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు..





**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 21 (అక్షరంన్యూస్):** తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కొత్త మిట్టపల్లి బాలపేట నూతనకల్ గ్రామాలలో ఆరోగ్య శిబిరంలో నిర్వహించారు .ఈ సందర్భంగా క్యాంపులకు హాజరైన వారికి మన ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. నీటి నిల్వలు ఉన్నట్లయితే వాటిలో దోమలు వృద్ధి చెంది జ్వరం కేసుల సంఖ్య పెరిగి అవకాశం ఉన్నది కాబట్టి ప్రజలందరూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా కాలవలను మురికి నీటి గుంటలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని తెలియజేశారు. ఈ శిబిరములలో డాక్టర్ నీష్మ, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ విజయ చందర్ హెల్త్ సూపర్వైజర్లు పెద్ద పుల్లయ్య ఝాన్సీ లక్ష్మి,ఏఎన్ఎంలు పద్మ శిరీష రాజు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై అర్నకొండలో వెల్లువెత్తిన ఫిర్యాదులు

- సమస్యలు పరిష్కరించాలని సూచించిన
- ఫోరం చైర్ పర్సన్ వేణుగోపాలచారి
- పలు సమస్య లు ప్రస్థావించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి



**చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 21 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద బుధవారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక వద్ద వివిధ గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు తమ తమ ట్రాన్స్ఫార్మర్ ల ఓవర్ లోడ్ గురించి , లో ఓల్టేజి, ప్రమాధకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ల వద్ద భద్రత కల్పించడం, వంటి అంశాలపై పలు ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులు అందుకున్న ఫోరమ్ చైర్ పర్సన్ వేణుగోపాల చారి వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. రాగంపేట గ్రామంలో గల సింగిల్ ఫెజ్ వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ లను మూడు ఫేజుల ట్రాన్స్ ఫార్మర్ గా మార్చాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, తాజా మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రాగంపేట రైతులు విజ్ఞప్తి చేయగా వెంటనే పరిష్కరించమని వేణుగోపాల చారి ఆదేశాలు జారీ చేశారు. అర్నకొండ లో అధిక ఓల్టేజి 440 కేవీఏ లైన్ కిందగల విద్యుత్ లైన్ లు వున్నాయని రైతులు ఫిర్యాదు చేయగా దారి మల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు, రమేష్, చరణ్ దాస్, నరేందర్, అర్నకొండ తాజా మాజీ సర్పంచ్ దామెర విద్యాసాగర్ రెడ్డి, మాజీ కారోబార్ అంజయ్య విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ తిరుపతి, సహాయ డివిజనల్ ఇంజనీర్, సత్యనారాయణ సీనియర్ అకౌంట్స్ అధికారి రాజేశం, , అర్నకొండ సహాయ ఇంజనీర్ ఓంకార్, చొప్పదండి, గుండి, గంగాధర, ఆచంపల్లి సహాయ ఇంజనీర్లు, లైన్ ఇన్స్పెక్టర్ లు, రైతులు వెంకటేష్,ఓదెలు, సతీష్, గంగయ్య , సంపత్, తిరుపతి రెడ్డి, వెంకట్రాం రెడ్డి, దుష్యంత్ రెడ్డి, సిబ్బంది యూసఫ్, శ్రీనివాస్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి బంద్ విజయవంతం...




**చొప్పదండి/ కరీంనగర్, ఆగస్ట్ 21 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి మండల మాల మహానాడు ఆధ్వర్యంలో ఆగష్టు21న భారత్ బంద్ లో బాగంగాఎస్సీ, ఎస్టీ ఉప వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును నిరసిస్తూ ఇచ్చిన చొప్పదండి మండల బంద్ పిలుపు మేరకు మండల కేంద్రం లో పాఠశాలలు, కళాశాలలు,దుకాణాలు అందరు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. బంద్ విజయవంతంకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మండలశాఖ తరపున అధ్యక్షుడు కునమల్ల చంద్రయ్య ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాలసంఘం మండల శాఖతోపాటు,బీఎస్పీ,దళిత సంఘాల నాయకులు పాల్గొని ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ చేపట్టారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు,సుప్రీం కోర్టు తీర్పును నిరసిస్తూనినాదాలుచేసారు,తీర్పును రివ్యూచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీఎస్పీ నియోజక వర్గ బాధ్యుడు పిట్టమనోహర్,నల్లాల అఖిల్, మండల ప్రధాన కార్యదర్శి యశోద రాజయ్య,ఉపాధ్యక్షులు పురుషోత్తం కనకయ్య,కల్లె రాజు,యూత్ అధ్యక్షుడు కల్లెం నవీన్ కుమార్ ,ఈసారపు అజయ్,అన్ని గ్రామాల సంఘ అధ్యక్షులు కాటం శంకర్, మ్యాకల తిరుపతి,అనంతుల శేఖర్,బత్తుల హరీష్,అన్ని గ్రామాల సంఘ యువకులు హన్మాండ్ల లక్ష్మీకాంత్,పిట్టల ఉదయ్,తమ్మడిసోను,సాయి,మహేష్,మల్లేష్, నాయిని కాంతయ్య, బీమ శ్రావణ్ కుమార్,నల్లాల కళ్యాణ్, బొట్ల శ్రీధర్,మ్యాకల అనిల్ మార్,మహేష్, చిలుక ప్రదీప్,కల్లెంరమేష్,సందీప్,మద్దెల నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీసు అకాడమీ సందర్శించిన రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్








**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 21/ అక్షరం న్యూస్ :** సమాజంలో పోలీసులు ఎంతో కీలక బాధ్యతను కలిగి ఉంటారని రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ వ్యాఖ్యానించారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ డీజీపీ సందర్శించారు. ఆయనను అకాడమీ డైరెక్టర్ అభిలాషా భిష్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డీజీపీ 547 ట్రైనీ ఎస్సై లతో సంభాషించారు. అనంతరం డీజీపీకి అకాడమీ డైరెక్టర్ ట్రైనింగ్ కు సంబంధించిన పలు అంశాలను వివరించారు. అనంతరం డిజిపి మాట్లాడుతూ. బాధితులకు న్యాయం చేస్తామనే ఆశతో పోలీసులను ఆశ్రయిస్తారని వారి పట్ల ప్రేమ సానుభూతిని కనబరుస్తూ న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ జాయింట్ డైరెక్టర్ డి మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సి నర్మదా, సునీత, మోహన్ ఇతర ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.

# భారీ సంఖ్యలో మార్కెట్ హమాలీలు సిఐటియులో చేరిక...



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 31 (అక్షరంన్యూస్):** ఖమ్మం బైపాస్ రోడ్ పెద్ద కూరగాయల మార్కెట్ లోని హమాలీలు పెద్ద సంఖ్యలో ప్రముఖ ట్రేడ్ యూనియన్ సిఐటియు సంఘంలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా బైపాస్ రోడ్ పెద్ద కూరగాయల మార్కెట్ లో కార్మికుల విశ్రాంతి హాల్ లో జరిగిన మీటింగ్ లో సిఐటియు ఆల్ ఇండియా ఉపాధ్యక్షుడు ఎం. సాయి బాబా మాట్లాడుతూ ...ఖమ్మం నగరంలో వందల సంఖ్యలో సిఐటియు కు అనుబంధంగా వందల సంఖ్యలో రంగాలు వారిగా వివిధ సంఘాలు వున్నాయని, ప్రతి సందర్భంలోనూ కార్మికుల ప్రయోజనాలే పరమావధిగా భావించి నిజాయితీగా కార్మికుల పట్ల చిత్తశుద్ధితో పోరాటాలు నిర్వహించేది కేవలం సిఐటియు సంఘం మాత్రమే అని సృష్టం చేశారు. ఖమ్మం బైపాస్ కూరగాయల మార్కెట్ లో వారు పడుతున్న కష్టాలకు అనుగుణంగా సరియైన వేతనం హమాలీలకు వచ్చే విధంగా తగిన పోరాటం చేస్తామని తెలిపారు. దేశంలోని ప్రతి కార్మికుడు కు నెలకు కనీస వేతనం 25 వేలు వచ్చే విధంగా రాబోయే కాలంలో కార్మిక సంఘాలను కలుపుకుని పోరాటాలు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వంలో సగటు కార్మికుడు కష్టాలు పడుతున్నాడు అని, వారు ఇబ్బందులు తొలగి పోవాలంటే బిజెపి విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు. ఈ సందర్భంగా మార్కెట్ నాయకులు రమేష్ , శ్రీను ఆధ్వర్యంలో పలువురు హామాలీలు సిఐటియు లో జాయిన్ అయ్యారు కార్యక్రమంలో సిఐటియు నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు యర్రా శ్రీకాంత్, వై విక్రమ్, భుక్యా శ్రీనివాసరావు రావు, బండారు యాకయ్య, బోడపట్ల సుదర్శన్, తిరుమల రావు, భుక్యా ఉపేంద్ర నాయక్, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609